



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :78 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 23 నవంబర్ 2024 వెల : 5/-రూ॥


VOLUME :11 ISSUE :78 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 23 NOVEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


# నేను ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తా

## సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్

- విజన్ డాక్యుమెంట్-2047 పై ఏపీ అసెంబ్లీలో చర్చ
- విజన్ డాక్యుమెంట్-2047పై చంద్రబాబు ప్రసంగం
- డబ్ల్యూ హెచ్ హెచ్ గురించి వివరించిన సీఎం చంద్రబాబు
- మంచి పనులు చేస్తే ప్రజలు గెలిపిస్తారని వెల్లడి
- తాను పదోసారి కూడా ఎమ్మెల్యేను అవుతానని ధీమా



పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్-2047పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఐదోసారి కూడా ముఖ్యమంత్రిని అవుతానని ధీమా వ్యక్తం చేశారు. మంచి పనులు చేస్తే ప్రజలు గెలిపిస్తారని, మళ్లీ మనమందరం గెలిచి విజన్ 5.0ను కూడా తీసుకువద్దామని చంద్రబాబు కూటమి ఎమ్మెల్యేలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. గుజరాత్ లో గత 30 ఏళ్లుగా ఒకే పార్టీ ఉందని, అక్కడ బీజేపీనే గెలుస్తోందని తెలిపారు. హర్యానాలోనూ బీజేపీ మూడో పర్యాయం విజయం సాధించిందని అన్నారు. మన ప్రవర్తన వల్ల, మన పనుల వల్ల చైతన్యవంతులను చేయగలిగితే... వారు ఎప్పుడూ మన వెంటే ఉంటారు అని చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నేను తొమ్మిదోసారి ఎమ్మెల్యేగా ఉన్నానని, పదోసారి కూడా ఎమ్మెల్యే అవుతానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ డాక్యుమెంట్-2047పై చర్చ సందర్భంగా ప్రసంగించారు. గతంలో తాను విజన్-2020 తీసుకువచ్చానని, ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్-2047 తీసుకువస్తున్నామని చెప్పారు. ఈ విజన్-2046 నినాదం డబ్ల్యూ హెచ్ హెచ్ (%ఔంఎ%) అని వెల్లడించారు. డబ్ల్యూ హెచ్ హెచ్ అంటే వెల్త్, హెల్త్, హ్యాపీనెస్ అని చంద్రబాబు వివరించారు. భవిష్యత్తులో ఎవరు వచ్చినా విజన్ 2047 దెబ్బతినకుండా పునాది వేస్తున్నామని తెలిపారు. ఇక, పీ3 ఫార్ములాతో సమాజంలో సంపద సృష్టించడం సాధ్యపడిందని, పీ4 ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. రొటీన్ గా చేస్తే ఎక్కడ ఉన్నామో అక్కడే ఉంటామని, నవ్య రీతిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుందని చెప్పారు.

## ముగిసిన ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు
- మొత్తం 10 రోజుల పాటు సాగిన సభ కార్యకలాపాలు
- మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సాగిన సభ
- 21 బిల్లులు, 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం



పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటితో ముగిశాయి. విజన్ డాక్యు మెంట్-2047పై చర్చ అనంతరం అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు జరిగాయి. మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సభా కార్యకలాపాలు

వివరాలు 2లో..

## గత ఏపీ ప్రభుత్వ ఆర్థిక గణాంకాలను వెల్లడించిన కాగ్

- ఆర్థిక నివేదిక విడుదల చేసిన కాగ్
- 2022-23లో ఏపీ రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయని వెల్లడి
- ఏపీ రెవెన్యూ వ్యయం 26.45 శాతం పెరిగిందని వివరణ




పెన్ పవర్ డెస్క్:భారత కంప్ట్రోలర్ అండ్ ఆడి టర్ జనరల్ (కాగ్) 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ ప్రభుత్వ ఆర్థిక గణంకాలను విడుదల చేసింది. 2022-23 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రాబడులు

వివరాలు 2లో..

## ఢిల్లీ కాలుష్యం.. జాతీయ అత్యవసర పరిస్థితే



- ఢిల్లీ వాయు కాలుష్యంపై స్పందించిన రాహుల్ గాంధీ
- ఉత్తర భారతంలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోందన్న రాహుల్ గాంధీ
- పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి, పరిష్కారం కనుగొనాలని సూచన
- రాజకీయ విమర్శలకు సమయం కాదన్న రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

## ఎగ్జిట్ పోల్స్ తారుమారవుతాయి



- మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలుస్తుందన్న డీకే
- చన్నపట్నం ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్ దే గెలుపని ధీమా
- జార్ఖండ్ గురించి చెప్పలేనని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఈ రెండు రాష్ట్రాల్లో తమదే గెలుపని ధీమా వ్యక్తం చేస్తోంది.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు



- 'మహా' ఎన్నికలకు ముందు డబ్బులు పంచినట్లు బీజేపీ నేతలపై ఆరోపణ
- వీడియోను షేర్ చేసిన కాంగ్రెస్ పార్టీ
- అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత నోటీసులు
- 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

### 8 కీలక బిల్లులకు ఏపీ శాసనమండలి ఆమోదం..

## మండలి నిరవధిక వాయిదా

- చెత్తపన్ను చట్టాన్ని రద్దు చేసిన మండలి
- పీడీ యాక్ట్ 2024 సవరణ బిల్లుకు ఆమోదం
- జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం



పెన్ పవర్ డెస్క్:ఇప్పటికే శాసనసభలో ఆమోదం పొం దిన ఎనిమిది బిల్లులకు ఏపీ శాసన మండలి కూడా ఆమోదం తెలిపింది. లోకాయుక్త సవరణ బిల్లు 2024ను ఆమోదించింది. చెత్తపన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టాన్ని రద్దు చేసింది. సహజవాయువు వినియోగంపై

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!

- భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్
- ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే సమాచారంతో డీఆర్‌జీ ఆపరేషన్
- ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరణ



పెన్ పవర్ డెస్క్: ఛత్తీస్‌గఢ్‌లోని కొంటాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది మావోయిస్టులు మరణించారు. భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్

వివరాలు 2లో..

## రేవంత్.. అదానిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలె..అగ్రిమెంట్లన్నీ రద్దు చేయాలి

- అవినీతిపై మాట్లాడుతున్నానే జగన్ ఆస్తి పంపకాలు చేస్తలేరు
- అమెరికా కోర్టు చెప్పే వరకు ఈడీ, సీబీఐ, ఐటీ ఏం చేస్తున్నాయ్
- జగన్.. అదానికి ఏపీని అప్పనంగా కట్టబెట్టారు
- నా బిడ్డలపై ప్రమాణం చేస్తున్నా.. ప్రభాస్ ఎవరో నాకు తెలియదు
- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానిని బ్లాక్ లిస్టులో పెట్టాలని, ఆయన కంపెనీలతో చేసుకున్న అగ్రిమెంట్లను రద్దు చేయాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఇవాళ లోటస్ పాండ్ లో ఆమె విలేకరులతో మాట్లాడారు. తాను జగన్ అవినీతిపై మాట్లాడుతున్నందనే ఆస్తిపంపకాలు చేయడం లేదని అన్నారు. జగన్, అదాని బంధంపై తనదైన శైలిలో విమర్శలు చేశారు. 2021లో ఏపీ ప్రభుత్వానికి ముడుపులు ముట్టినట్టు జస్టిస్ డిపార్ట్మెంట్ ఆఫ్ యూఎస్ఏ చెబుతోందని షర్మిల అన్నారు. ఇందులో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి ఇచ్చినట్టు

వివరాలు 2లో..

### జ్ఞానవాపి వివాదంపై సుప్రీంకోర్టు విచారణ..

## ముస్లిం వర్గానికి నోటీసులు



పెన్ పవర్ డెస్క్:లక్నో: జ్ఞానవాపి మసీదు వివాదంపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. శివలింగం ఉన్న స్థానంలో మసీదును నిర్మించారని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా నిర్ధారించింది.

వివరాలు 2లో..

## జగన్ పై అనుచిత పోస్టులు... పోలీసులకు మాజీ మంత్రి కాకాణి ఫిర్యాదు



- వేదాయపాలెం పీఎస్ లో కాకాణి ఫిర్యాదు
- అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్న కాకాణి
- టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు రెచ్చిపోతున్నారని మండిపాటు

వివరాలు 2లో..

## షర్మిలపై అసత్య ప్రచారం చేసేదెవరో ప్రజలందరికీ తెలుసు




- గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన బాలకృష్ణ
- షర్మిల ఆరోపణలపై స్పందన
- షర్మిలపై తప్పుడు ప్రచారాన్ని వారే పట్టించుకోనప్పుడు తానెందుకు పట్టించుకోవాలని వ్యాఖ్యలు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈరోజు ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ సమయంలో మీడియాతో మాట్లాడిన ఆయన...

## అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు

### జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- రూ. 1,750 కోట్ల లంచం తీసుకోవడం జగన్ కు ఒక లెక్క కాదన్న గోరంట్ల
- గంగవరం పోర్టును అదానీకి అక్రమంగా కట్టబెట్టారని ఆరోపణ
- అదానీ కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:తన అవినీతి ఖ్యాతిని వైసీపీ అధినేత జగన్ విశ్వవ్యాప్తం చేసుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు. రూ. 60 వేల కోట్లు దోచుకున్న జగన్ ఈడీ, సీబీఐ కేసుల్లో ఉన్నారని... అయినా 12 ఏళ్లుగా కేసులను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పిల్లలకు సోషల్ మీడియా నిషేధం....

ప్రస్తుతం చిన్నపిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు మొబైల్ ఫోన్‌తోనే ఎక్కువ సేపు గడుపుతున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక ఈ పరిస్థితి మరీ తీవ్రమైంది. ఎప్పుడైనా సోషల్ మీడియా యాప్‌ల్లో అంతరాయం కలిగితే వినియోగదారులు ఎంతో గాబరా పడుతుంటారు. దీన్ని బట్టి సోషల్ మీడియా ప్రభావం మనుషులపై ఎంతగా ఉంటుందో చెప్పవచ్చు. అయితే ఈ వినియోగం పిల్లల జీవితంపై ఎక్కువ వ్యతిరేక ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. పిల్లలు మానసిక కుంగుబాటుతో పాటు అనేక సమస్యలకు గురవుతున్నారు.ముఖ్యంగా అమ్మాయిల విషయంలో అశ్లీల దృశ్యాలు, చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం పరిపాటి అవుతోంది. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించేలా చట్టాన్ని తీసుకురాడానికి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం స్వాగతించాల్సిందే. నవంబర్ 18న ఆస్ట్రేలియా పార్లమెంట్ సమావేశంలో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు.ప్రజా ప్రతినిధులు ఆమోదించిన 12 నెలల తరువాత ఈ చట్టం అమలులోకి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రుల సమ్మతి ఉన్న పిల్లలకు లేదా ఇప్పటికే అకౌంట్స్ ఉన్న పిల్లలకు కూడా ఇందులో మినహాయింపు ఉండబోదని స్పష్టం చేశారు. ఈ చట్టం అమలైన తరువాత ఎక్స్, టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు 16 ఏళ్ల లోపు పిల్లలను తమ సైట్ల నుంచి ఎలా మినహాయించాలో ఆలోచించాలని సూచించారు.నిర్దేశించిన వయో పరిమితిని సోషల్ మీడియా సంస్థలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు. పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఈ జరిమానా వర్తించదు. చిన్నపిల్లలకు యాక్సెస్ నిరోధించే బాధ్యత సోషల్ మీడియా సంస్థలదే. ఆ బాధ్యత తల్లిదండ్రులు లేదా యువతపై ఉండదు. దీనిపై ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, హెడ్ ఆఫ్ సేఫ్టీ యాంటిగోన్‌డేవిస్ ప్రభుత్వం నిర్ణయంచే వయో పరిమితులను తమ సంస్థ గౌరవిస్తుందని చెప్పారు. అయితే ఈ నిబంధనలను ఎలా అమలు చేయాలన్న దానిపై లోతైన చర్చ అవసరమన్నారు. యాప్ స్టోర్‌లలో, ఆపరేటింగ్ సిస్టమ్‌లలో సమర్థవంతమైన టూల్స్‌తో తల్లిదండ్రులు వారి పిల్లలు ఏ యాప్ వాడాలో నియంత్రించవచ్చని చెప్పారు.ఇది చాలా సులభమైన, సమర్థవంతమైన పరిష్కారం అని అభిప్రాయపడ్డారు. గత ఏడాది 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాలని ఫ్రాన్స్ ప్రతిపాదించింది. కానీ వినియోగదారులు, తల్లిదండ్రుల సమ్మతితో నిషేధాన్ని దాటవేయగలిగారు. అమెరికాలో 13 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాను యాక్సెస్ చేయాలంటే తల్లిదండ్రుల సమ్మతి తప్పనిసరిగా ఉండాల్సిందే. 13 ఏళ్లకన్నా తక్కువ వయసు పిల్లలకు సోషల్ మీడియా నిషేధించాలని చాలా సోషల్ మీడియా సంస్థలు విధానాలను ఏర్పర్చుకున్నాయి. బ్రిటన్ మీడియా రెగ్యులేటర్ 'ఆఫ్‌కామ్' 2022లో నిర్వహించిన అధ్యయనంలో బ్రిటన్ లోని 80% మంది పిల్లలు 12 ఏళ్ల వయసులోనే సోషల్ మీడియా అకౌంట్లు కలిగి ఉన్నారని బయటపడడం విశేషం. అమెరికా సర్జన్ జనరల్స్ ఆఫీస్‌కు చెందిన 2023 అడ్వైజరీ అధ్యయనంలో సోషల్ మీడియా నుంచి పిల్లలను నెల రోజుల కన్నా ఎక్కువ కాలం దూరంగా ఉంచితే వారికి మానసిక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని స్పష్టమైంది.మన దేశంలో లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సోషల్ మీడియాకు ఏ విధంగా నిమగ్నం అయిపోతున్నారో అధ్యయనం నిర్వహించింది. సోషల్ మీడియా ప్రభావం 9 ఏళ్ల నుంచి 17 ఏళ్ల పిల్లలపై ఎలా ఉంటుందో తెలుసుకోడానికి ఆగస్టు 16 నుంచి అక్టోబర్ 31 వరకు 368 అర్బన్ జిల్లాల్లో 13,743 మంది తల్లిదండ్రులపై సర్వే చేయగా 70,000 స్పందనలు వచ్చాయి. 66 శాతం తల్లిదండ్రుల్లో 47% మంది తమ పిల్లలు ప్రతిరోజూ మూడు నాలుగు గంటలు, 10 శాతం తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరు గంటలకు మించి సోషల్ మీడియాలోనే లీనమైపోతున్నారని వెల్లడించారు.58% తల్లిదండ్రులు తమ పిల్లల్లో దూకుడుతనం కనిపిస్తోందని, 49% తల్లిదండ్రులు తమ పిల్లలు అసహనంగా ఉంటున్నారని, మరో 49% మంది తమ పిల్లలు నీరసంగా ఉంటున్నారని తెలిపారు. 42 శాతం మంది తమ పిల్లలు కుంగుబాటుకు గురవుతున్నారని, 30% మంది తమ పిల్లలు అన్ని విషయాల్లో అత్యుత్సాహం చూపిస్తుంటారని చెప్పారు. ఏదేమైనా పిల్లల మానసిక ప్రవర్తనపై, ఆరోగ్యంపై సోషల్ మీడియా అనేక విధాలుగా వ్యతిరేక ప్రభావం చూపిస్తున్నట్టు స్పష్టమవుతోంది. అయితే ఆస్ట్రేలియాలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం అమలు ఎలా సాధ్యమవుతుందో ముున్ముందు గమనించాల్సిందే.

# గత ఏపీ ప్రభుత్వ ఆర్థిక గణాంకాలను వెల్లడించిన కాగ్

- మొదటి పేజీ తరువాయి

గణనీయంగా తగ్గాయని వెల్లడించింది. అదే సమయంలో ఏపీ రెవెన్యూ వ్యయం 26.45 శాతం పెరిగిందని కాగ్ వివరించింది. 2021-22తో పోల్చితే రెవెన్యూ లోటు 405 శాతం పెరిగిందని స్పష్టం చేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు రూ.8,611 కోట్లు అని తన నివేదికలో పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు రూ.43,487 కోట్లు అని వెల్లడించింది. 2021-22తో పోల్చితే ద్రవ్య లోటు 109 శాతం పెరిగిందని కాగ్ వివరించింది. 2021-22లో ద్రవ్య లోటు రూ.25,013 కోట్లు అని తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటు రూ.52,508 కోట్లు అని కాగ్ తన నివేదికలో పేర్కొంది. రెవెన్యూ లోటు భారీగా పెరగడానికి కారణం రాబడికి మించిన ఖర్చులేనని స్పష్టం చేసింది. 2022-23లో మూలధన వ్యయం రూ.7,244 కోట్లు మాత్రమేనని వెల్లడించింది. 2022-23లో సబ్సిడీల మొత్తం రూ.23,004 కోట్లు అని, సబ్సిడీల్లో 88 శాతం విద్యుత్ రాయితీలేనని వివరించింది. 2022-23లో ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా రూ.1.28 లక్షల కోట్ల అప్పులు తీసుకున్నప్పటికీ, ఆ రుణాలను బడ్జెట్ లో చూపలేదని తెలిపింది. రూ.20,872 కోట్ల కార్పొరేషన్ల రుణాలకు ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చిందని, ప్రభుత్వానికి రావాల్సిన రూ.2,015 కోట్ల కమీషన్ రాలేదని కాగ్ స్పష్టం చేసింది. అటు, జీఎస్డీపీలో ప్రభుత్వ రుణం రూ.27.05 శాతానికి పెరిగిందని, బడ్జెటేతర అప్పులతో కలిపి జీఎస్డీపీలో ప్రభుత్వ అప్పు 41.89 శాతం అని వెల్లడించింది.

## జ్ఞానవాపి వివాదంపై సుప్రీంకోర్టు విచారణ..
# ముస్లిం వర్గానికి నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

దీనిపై హిందూ వర్గం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తాజాగా ఈ కేసులో ముస్లిం వర్గానికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. కాగా జ్ఞానవాపి కేసులో వారణాసి దిగువ కోర్టులో కొనసాగుతున్న మొత్తం 15 పిటిషన్లను హైకోర్టుకు బదిలీ చేయాలనే హిందూ పక్షం చేస్తున్న డిమాండ్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం విచారిస్తోంది.ఈ వివాదానికి సంబంధించి కొన్ని పిటిషన్లు జిల్లా కోర్టులో ఉన్నాయని, కొన్ని సివిల్ కోర్టులో విచారణలో ఉన్నాయని హిందూ వర్గం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీంతో ఒకే కేసుపై వేరు వేరు తీర్పులు వస్తున్నాయని తెలిపారు. కనుక జ్ఞానవాపికి సంబంధించిన అన్ని పిటిషన్లను అలహాబాద్ హైకోర్టులోని త్రిసభ్య ధర్మాసనానికి బదిలీ చేయాలని కోరుతున్నామన్నారు.ముస్లిం వర్గం తరపు న్యాయవాది వుజుఖానా వాదనలు వినిపిస్తూ.. సీల్డ్ ఏరియాలో ఏఎస్ఐ సర్వే చేయాలని హిందూ పక్షం కోరుతోంది. జిల్లా కోర్టు ఈ డిమాండ్‌ను తోసిపుచ్చగా, హైకోర్టు అనుమతించడంతో.. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. ఆ పిటిషన్‌పై నిర్ణయం ఇంకా పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు.

## 8 కీలక బిల్లులకు ఏపీ శాసనమండలి ఆమోదం..
# మండలి నిరవధిక వాయిదా

- మొదటి పేజీ తరువాయి

జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024ను శాసనమండలి ఆమోదించింది.
ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం 2024 రద్దు బిల్లును మండలి ఆమోదించింది. పీడీ యాక్ట్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది. ఏపీ హిందూ ధార్మిక, మత సంస్థల దేవాదాయ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం తెలిపింది. మరోవైపు, విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని కేంద్ర విమానయాన శాఖను కోరుతూ శాసనమండలిలో తీర్మానం చేశారు. కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన తరువాత శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!

- మొదటి పేజీ తరువాయి

ధ్రువీకరిం చారు. ఘటనాస్థలి నుంచి భద్రతా దళాలు మూడు ఆటోమేటిక్ తుపాకులు సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) ఈ ఆపరేషన్ చేపట్టింది.కాగా, ఎన్‌కౌంటర్ జరిగినట్లు బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందర్‌రాజ్ కూడా ధ్రువీకరించారు. అయితే, మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం ఇంకా కాల్పులు జరుగుతూనే ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది. ఇదిలాఉంటే.. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతెవాడ సరిహద్దుల్లోని అటవీప్రాంతంలో 31 మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్ సమయంలోనూ భద్రతా దళాలు భారీ మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

# అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు

## జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- మొదటి పేజీ తరువాయి

నడుపుకుంటూ వెళుతున్నారని విమర్శించారు. జైలుకు వెళ్లకుండా కేసులను ఎలా పొడిగించుకోవాలో తెలిసిన వ్యక్తి జగన్ అని అన్నారు. అలాంటి వ్యక్తికి రూ. 1,750 కోట్లు లంచం తీసుకోవడం ఒక లెక్కా? అని ప్రశ్నించారు. ఇండియాలో అయితే కేసులు వాయిదా వేయించుకోవచ్చని... అమెరికాలో వాయిదా వేయించుకునే అవకాశం లేదని చెప్పారు. అదానీ నుంచి లంచం తీసుకున్న కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని అన్నారు.అదానీతో జగన్ అనేక ఒప్పందాలు చేసుకున్నారని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఒక తెలుగువాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును జగన్ అక్రమంగా అదానీకి కట్టబెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని అన్నారు. తాడేపల్లిలోని నివాసానికి ప్రభుత్వ ఖర్చుతో ఇనుప బారికేడ్లు పెట్టుకున్నారని బుచ్చయ్య చౌదరి విమర్శించారు. సీఎంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా చెట్లు కొట్టేయడం, దుకాణాలను మూసేయడం, పరదాలు కట్టుకోవడం చేసేవారని... ఇంత పిరికివాడు సీఎం ఎలా అయ్యాడని ఎద్దేవా చేశారు.

# ఎగ్జిట్ పోల్స్ తారుమారవుతాయి

- మొదటి పేజీ తరువాయి

తాజాగా కర్ణాటక డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ తారుమారవుతాయని అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి విజయం సాధిస్తుందని చెప్పారు. మహారాష్ట్రలో తాను ప్రచారాన్ని నిర్వహించానని... తప్పకుండా గెలుస్తామనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కు అంతా అనుకూలంగా ఉందనే విషయాన్ని తాను చూశానని చెప్పారు. ఝార ండ్ ఎన్నికల ఫలితాల గురించి మాత్రం తనకు తెలియదని డీకే శివకుమార్ అన్నారు. కర్ణాటకలోని చన్నపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పారు.

# జగన్ పై అనుచిత పోస్టులు... పోలీసులకు మాజీ మంత్రి కాకాణి ఫిర్యాదు

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారంటూ వేదాయపాలెం పోలీసులకు వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేశారు. పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మీడియాతో కాకాణి మాట్లాడుతూ... జగన్ పై కొందరు టీడీపీ కార్యకర్తలు దారుణమైన పోస్టులు పెడుతున్నారని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆయనపై అనుచిత పోస్టులు పెట్టారని తెలిపారు. వాళ్ల వివరాలను సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు రెచ్చిపోతున్నారని కాకాణి మండిపడ్డారు. వైసీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నట్టే... టీడీపీ వాళ్లపై కూడా కేసులు పెట్టాలని అన్నారు. రాజ్యాంగం అందరికీ ఒక్కటేనని చెప్పారు. సోమిరెడ్డి వల్ల ఇబ్బంది పడ్డ ఒక దళితుడి ఆవేదనను వాట్సాప్ లో షేర్ చేస్తే... తనపై కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు వైసీపీ కార్యకర్తల పేర్లతో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు.

# రేవంత్.. అదానిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలె..అగ్రిమెంట్లన్నీ రద్దు చేయాలి

- మొదటి పేజీ తరువాయి

వెల్లడించారని అన్నారు. ఆయన పేరు డైరెక్టుగా చెప్పకున్నా సీఎం అని ప్రస్తావించిందన్నారు. పవర్ సప్లై లో ఏపీ సీఎం ను గౌతం అదానీ జగన్ ను కలిసి మీకు ఏమి కావాలో ఇస్తామని ప్రామిస్ చేశారని ఆరోపించారు. అమెరికా కు జగన్ డైరెక్ట్ ఇంట్రెస్ట్ పార్టీ కాదు కాబట్టే జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదు కాలేదన్నారు. 1750 కోట్ల రూపాయలు జగన్ కు లంచం ఇచ్చారని స్పష్టంగా పేర్కొన్నారని షర్మిల చెప్పారు. అమెరికా బయట పెట్టే వరకు మనకు తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మన దేశంలో ఉన్న సీబీఐ, ఐటీ, ఏం చేస్తున్నాయని ఆమె ప్రశ్నించారు. అదానీ దేశ పరువు తీస్తే, జగన్ ఏపీ పరువు తీశారని ఆరోపించారు. గన్నవరం, కృష్ణపట్నం పోర్టులను అదానికి జగన్ ఎందుకు కట్టబెట్టారని అన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని అదానికి అప్పనంగా రాసిచ్చారని ఆరోపించారు. తన బిడ్డలపై ప్రమాణం చేసి చెప్తున్నానని, ప్రభాస్ ఎవరో తనకు తెలియదని అన్నారు. తనకు ప్రభాస్ తో సంబంధం అంటగట్టి వైసీపీ సైన్యమే దుష్ప్రచారం చేసిందని అన్నారు. వైఎస్ జగన్ కు చెల్లె మీద ప్రేమ ఉంటే బాలకృష్ణ బిల్డింగ్ లో ఉన్న ఐపీ అడ్రెస్ నుంచి హీరో ప్రభాస్ , నాకు సంబంధంఉంది అని ప్రచారం చేశారు అంటున్నారని, ఆయన సీఎం అయ్యాక ఎందుకు విచారణ జరిపించలేదని అన్నారు. జగన్ నా వీడియో ప్రెస్ మీట్ లో చూపించి మీకు అనుకూలఅంగ ఉపయోగించుకున్నారని ఆరోపించారు.

# షర్మిలపై అసత్య ప్రచారం చేసేదెవరో ప్రజలందరికీ తెలుసు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై తప్పుడు ప్రచారం చేసేదెవరో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ తప్పుడు ప్రచారాన్ని వారే పట్టించుకోనప్పుడు నేను ఎందుకు పట్టించుకోవాలంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
ఇదిలా ఉంటే... నటుడు ప్రభాస్‌తో తనకు ఎలాంటి రిలేషన్ లేదని తాజాగా మరోసారి షర్మిల స్పష్టం చేశారు. తన పిల్లలపై ప్రమాణపూర్వకంగా ప్రభాస్ ఎవరో తనకు తెలియదని అన్నారు. తనపై బాలకృష్ణ ఇంటి నుంచే తప్పుడు ప్రచారం జరిగిందని జగన్ చెప్పారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అలాగే, వైసీపీ వాళ్లు అసెంబ్లీకి హాజరు కాకుండా మనుషులను పెట్టుకున్నారంటూ బాలయ్య ఎద్దేవా చేశారు. ఇవాళ కూడా వాళ్లు అసెంబ్లీకి రాకుంటే బాగుంటుందని తెలిపారు.

# ముగిసిన ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- మొదటి పేజీ తరువాయి

కొనసాగాయి. ఈ సమావేశాల్లో ఏపీ అసెంబ్లీలో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం లభించింది. అసెంబ్లీలో వివిధ చర్చల్లో 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు మహారాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే రూ.100 కోట్లకు పరువు నష్టం నోటీసులు పంపించారు. తన క్లయింట్‌పై వారు తప్పుడు ఆరోపణలు చేశారంటూ వినోద్ తరపు న్యాయవాది ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు అందిన 24 గంటల్లో కాంగ్రెస్ నేతలు తన క్లయింట్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు ఆంగ్ల, మూడు ప్రాంతీయ భాషా పత్రికల్లో మొదటి పేజీలో బహిరంగ క్షమాపణ కోరుతూ ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల ముందు అధికార, విపక్షాల మధ్య హైడ్రామా నడిచింది. పాల్ఘర్ జిల్లాలోని విరార్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్లో బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నారని బహుజన్ వికాస్ అఘాడి పార్టీ ఆరోపించింది. బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని వినోద్ తావ్డే, ఇతర బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నట్లు ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీజేపీ డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఈ ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలకు వినోద్ తావ్డే పరువు నష్టం నోటీసులు ఇచ్చారు.

# ఢిల్లీ కాలుష్యం.. జాతీయ అత్యవసర పరిస్థితే

**పెన్ పవర్ డెస్క్:** ఢిల్లీ వాయు కాలుష్యంపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఉత్తర భారతంలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోందని, ఇది జాతీయ అత్యవసర పరిస్థితే అన్నారు. ఇండియా గేట్ వద్ద పర్యావరణవేత్త ఝాతో కలిసి ఆయన మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్ సోషల్ మీడియా వేదికపై పోస్ట్ చేశారు.
పార్లమెంట్ సమావేశాల్లో వాయు కాలుష్యంపై చర్చించి సరైన పరిష్కారం కనుగొనాలన్నారు. వాయు కాలుష్యానికి సామాన్యులే ఎక్కువగా బలవుతున్నారన్నారు. చిన్నారులు ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషపూరిత వాతావరణాన్ని శుభ్రం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. కాలుష్య మేఘాలు వందలాది కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయని, వాటిని తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ముప్పు ముంచుకొస్తున్నందున ఇది రాజకీయ విమర్శలకు సమయం కాదన్నారు. ప్రభుత్వంతో పాటు సంస్థలు, ప్రజలు, నిపుణులు అంతా కలిసి ముందడుగు వేయాలని సూచించారు.

# ఏపీ సి ఓ.జి.ఎఫ్.ఎల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గండి బాబ్జి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :** రాష్ట్ర సి ఓ జి ఎఫ్ ఎల్ చైర్మన్ గా నియమితు లైన విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి శుక్రవారం విజయవాడ ఆటోనగర్ సి ఓ జి ఎఫ్ ఎల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు విశాఖ పార్ల మెంట్ సభ్యులు ఏం.భరత్ ఆయనను చైర్మన్ స్థానంలో కూర్చోబెట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిం ద సత్యనారాయణ రాష్ట్ర రోడ్లు భవనాల చైర్మ న్ ప్రగడా నాగేశ్వరరావు రాష్ట్ర హౌసింగ్ కార్పొరే షన్ చైర్మన్ బత్తుల తాతబ్బాయి ఉమ్మడి జిల్లా ల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమాను లు శుభాకాంక్షలు తెలిపారు

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


పెన్ పవర్
"రెవెన్యూ"అధికారులకు"రెవెన్యూ"
- ప్రభుత్వ భూమిలో పక్కా నిర్మాణం చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రభుత్వ స్థలంగా బోర్డు పాతిందివారే...
- ప్రభుత్వ స్థలం కాదంటూ వారికి వత్తాసు పలికేది వారే ...

epaperpenpower.in
21 Nov 2024 - Page 3


పెన్ పవర్
అమ్మకానికి ప్రభుత్వ స్థలాలు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 22: ప్రభుత్వం మనదే అడిగేవాడు ఎవ్వడు! అడ్డు చెప్పేవాడు ఎవ్వడు! కట్టండి రా ఇల్లు... ఆక్రమించండి రా ప్రభుత్వ భూములు
తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు లో అక్రమ నిర్మాణాలకు, అనధికార కట్టడాలకు,భూ అక్రమలకు అడ్డాగా మారింది. సర్వే నెంబర్లు ఒక దగ్గర రిజిస్ట్రేషన్ ఒక దగ్గర నిర్మాణాలు మరోదగ్గర ఒకదానికి ఒకటి పొంతన లేకుండా నిర్మాణాలు సాగిస్తున్నా అడిగేవాడెవ్వడు అడ్డు చెప్పే వాడెవడు. పాలకులే నాయకులకు కాపలా కాస్తుంటే ప్రభుత్వలు ఏం చేస్తాయి వారుకూడా అందిన కాడికి దోచుకుంటూ కబ్జాదారులకు అక్రమ నిర్మాణదారులకు వారదులుగా నిలుస్తున్నారు. అందుకు ఉదాహరణ గత కొద్ది రోజుల క్రితం రవీంద్ర నగర్ లో 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని 45 లక్షలకు అమ్మిన ఘనులు 9 లక్షల రూపాయలు అడ్వాన్సుగా తీసుకోవడం జరిగింది వంపకాలు తేడా రావడంతో విషయం తెరపైకి రావడం ప్రభుత్వం వాటిని గుర్తించి స్వాధీనపరచకోవడం జరిగింది. ఇలా ఉండగా శ్రీకృష్ణాపురం లో 19 లక్షలకు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కబ్జాదారులు అమ్మకం చేపట్టారని ప్రజల వాదన వెను వెంటనే ఆ స్థలంలో రేకుల షెడ్డు నిర్మించడం దానిపై స్థానికంగా గొడవలు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండ శ్రీకృష్ణాపురంలో ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలు వెనక సీనియర్ నాయకుల హస్తం మెండుగా ఉంది. మీరు కట్టండి మేమే అన్ని చూసుకుంటాం అంటూ ప్రభుత్వానికి నిర్మాణదారులకు మధ్యవర్తులు భరోసా ఇస్తూ జేబులు నింపుకుంటున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నా సచివాలయ సిబ్బంది వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు దారితీస్తున్నాయి. ఒక వైపు రాజకీయ ఒత్తిడి,స్థానిక నాయకుల ఒత్తిడితో తమకు తలనొప్పిగా మారాయని చేసేది ఏమి లేక ఎవరికి ఏమి చెప్పలేని స్థితిలో ఉన్న సిబ్బంది తల పట్టుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆ స్థలాన్ని స్థానిక అవసరాల కోసం ఉపయోగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

శ్రీకృష్ణ పురం గ్రామం

- మేమున్నామని ....మీకేం కాదని... అంటున్న మధ్యవర్తులు
- అమ్మాలన్న కొనాలన్న సంప్రదించండి 13 వ వార్డ్ సీనియర్ నాయకులు
- సర్వేనెంబర్ 26 పై పెద్దల కన్ను గతంలో 11 ఎకరాలకు భారీ స్కెచ్
- రవీంద్ర నగర్ లో 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని అమ్మేసిన పెద్దలు
- నేడు శ్రీకృష్ణాపురం ప్రభుత్వ స్థలాన్ని 19 లక్షలకు అమ్మేసిన ఘనులు
- శ్రీకృష్ణ పురంలో జరిగే నిర్మాణాలకు ప్రభుత్వానికి మధ్యవర్తులు వీరే...

పెన్ పవర్
ప్రభుత్వ ఆస్తిని అమ్మేసిన ఘనులు

epaperpenpower.in
23 Oct 2024 - Page 5

# ప్రభుత్వ స్థలాలను రక్షనేది

## కాపాడవలసిన అధికారీ చీకటిలో సింగిల్ గా వస్తారు

### సార్ వచ్చారు,,, చూశారు,,, వెళ్లారు,,, తెల్లవారి ఆఫీసు కు రమ్మన్నారు


పెన్ పవర్
అక్రమ నిర్మాణాల అడ్డా ఎస్ఎస్ఎన్ నగర్ గెడ్డ

epaperpenpower.in
20 Nov 2024 - Page 8



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 22:**
తూర్పు నియోజకవర్గం జోన్ 2.13వ వార్డు పరిధి శ్రీకృష్ణ పురం.ఎస్ఎస్ఎన్ నగర్. పైనాపిల్ కాలనీలో గత కొద్ది రోజులుగా అక్రమ అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలను యదేచుగా అమ్మేస్తున్నారు ఈ విషయమే పలు పత్రికలలో వార్తలు వచ్చిన అధికారులు నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు బదిలీలు ఒకరకంగా ఆలస్యమైతే బదిలీపై వచ్చినవారు బాధ్యతలు చేపట్టడానికి కాలయాపన చేస్తూ బాధ్యతలు చేపట్టిన అనంతరం విధులలో నిర్లక్ష్యం వహించడం వలన పై ప్రాంతాలలో అనధికార నిర్మాణాలు అక్రమ కట్టడాలు ప్రభుత్వ భూమి అమ్మకాలు జరిగాయి ఈ విషయమై అధికారులు వివరంగా కోరగా చూద్దాం చేద్దాం వస్తాం అనే రీతిన వ్యవహరిస్తూ కాలయాపన చేశారు. నిర్మాణాలను అడ్డుకునేందుకు అధికారులు మంది మార్బలంతో రావాల్సిన వారు చిమ్మ చీకటిలో సమస్యలు గల ప్రాంతాలను పరిశీలించి వారిని కార్యాలయాలకు తగిన పత్రాలు తీసుకుని రమ్మని చెప్పి వెళ్లిపోయారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగినది. విషయం తెలిసిన పత్రిక ప్రతినిధులు సంఘటన స్థలానికి చేరుకోగా ,,,వచ్చాము చూసాము వారిని కార్యాలకు రమ్మని చెప్పామని చెప్పి అక్కడినుండి వెళ్లిపోయారు.


# స్వాములు ఇది మీకు తగునా,,,


పెన్ పవర్
స్వాములు ఇది మీకు తగునా
మురుగునీరుతో నిండిన డంపింగ్ యార్డ్

## జీవీఎంసీ సివిఒ డాక్టర్ కె కిషోర్ వివరణ

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 22:** పెన్ పవర్ లో వచ్చిన వార్తకు స్పందించిన జీవీఎంసీ సీవిఒ డాక్టర్ కే కిషోర్.ముడసర్లోవ పరిరక్షణకు చర్యలు చేపడతామని రిజర్వాయర్ సమీపంలో వ్యర్ధాలను తొలగిస్తామని రక్షణ కంచి ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ ఇతర వ్యర్ధాలను రిజర్వాయర్ లో వేయరాదని,త్రాగునీటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలందరూ సహకరించాలని దానికి పారిశుద్ధ కార్మికులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని డస్ట్ బిన్ లను ఉపయోగించి పారిశుధ్య కార్మికులకు అందించాలని అన్నారు. ముడసర్లోవ రిజర్వాయర్ పరిసర ప్రాంతాలలో వ్యర్ధాలు,డేబ్రీస్ తరలించే వారిపై మరియు వాహనాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.


ముడసర్లోవ రిజర్వాయర్
(ఫైల్ ఫోటో)

# జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి

**జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, నవంబర్ 22** :పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, ఇతర ఉత్పత్తి దారులు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొంది మరింత అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ రకాల పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రియల్ యూనియన్ల, అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) డిస్టిక్ ఇండస్ట్రీ ల్యాండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఎటువంటి పరిశ్రమలను స్థాపిస్తే ఉపయుక్తంగా ఉంటుందో జిల్లాలోని పారిశ్రామి కవేత్తలు, ఇండస్ట్రియల్ యూనియన్ల, అసోసి యేషన్ ప్రతినిధులు తమ సూచనలు, సలహా లు అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఉన్న ఎం ఎస్ ఎమ్ ఈ లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అందుకు పారిశ్రామికవేత్తలు అందరూ అధికారులతో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమ ల శాఖ జి.ఎమ్., వి. ఆదిశేషు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ ఏమ్.మురళీ మోహన్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం జన్మాన్ పక్కాఇళ్ల నిధులు పెంచాల్సిందే

● జన్మాన్ లబ్ధిదారులతో సిపిఎం మండల కమిటీ భేటి



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 22:**
పీఎం జగన్ పథకంలోని పి వి డి జి గ్రామాల్లో మంజూరైన పక్కాఇళ్ల నిర్మాణాలకు గాను నిధులు పెంచాల్సిన అవసరం ఉందని సిపిఎం మండల కమిటీ సభ్యుడు తాంబేలి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని డౌనూరు పంచాయతీ, తులబాడ, నిమ్మలపాలెం గ్రామాలకు చెందిన పీఎం జన్మన్ పథకంలో భాగంగా పివిటిజి హౌసింగు లబ్ధిదారులతో ఆయన భేటీ అయ్యారు.
ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ–పీఎం జన్మన్ పథకంలో హౌసింగ్ కి రూ.2. 30 లక్షలు ఏమాత్రం సరిపోవని, ఇటుక, సిమ్మెంటు, మేస్త్రి కూలి, ఇతర సామాన్లు ధరలు భారీగా పెరిగాయన్నారు. దీనివలన తమ సొంతఇల్లు కల నెరవేరుతుందా? లేదా? అని పీవీటిజిలు ఆందోళనలో పడ్డారని, ఈ నిధులుతో ఇల్లు కట్టడం చాలా కష్టమని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం రూ.ఐదు లక్షలు వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇళ్లు కట్టుకోవాలన్న ఉద్దేశంతో, జీడితోటలు తాకట్టు పెట్టి, స్థిరాస్తులైన మేకలు, గొర్రెలు, ఆవులు,దూడలు అమ్ముకొని అలాగే వడ్డీ వ్యాపారుల దగ్గర డబ్బులు తీసుకుని ఇబ్బందులు పడుతూ అతి కష్టం మీద ఇల్లు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులు ప్రయత్నం చేస్తున్నారన్నారు.
కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి పీవీటీజీలకు కనీసం రూ.ఐదు లక్షలు హౌసింగ్ గ్రాంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ లబ్ధిదారులు సీందరి మల్లేష్, తాంబేలు అప్పారావు, కొర్ర బాలయ్య, సీందరి నాని బాబు, జాను, అర్జున్, గేమ్మెల రాజు, టి.చిట్టిబాబు, సత్తిబాబు, అచ్చి బాబు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిస్కారం చూపాలని డిమాండ్.

● అడవి తల్లి
● విగ్రహానికి పాలాభిషేకం చేసిన గిరిజన గురుకుల కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు...





**పార్వతీపురం, పెన్ పవర్,(నవంబర్ -22)**తమ సమస్యలు పరిస్కారం చేయాలని మూడు రోజులుగా పార్వతీపురం ఐ టీ డి ఏ కార్యాలయం ఎదుట దీక్షలు చేస్తన్న గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు శుక్రవారం "అడవి తల్లి " విగ్రహానికి పలాభిషేకం చేసారు.
తమ సమస్యలు పరిస్కారం అయ్యే విధంగా చూడాలని "అడవి తల్లి"
ని వేడుకొన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు వచ్చే విధిగా దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు రాజు, అఖిల్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సురేష్, ట్రైబల్ రైట్స్ ఫోరమ్ నాయకులు లోవరాజు, రామకృష్ణ,
గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు చంద్ర శేఖర్, దుక్క సీతారాం తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ
గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ఉపాధ్యాయుల, అధ్యాపకుల డిమాండ్స్ నెరవేర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.
భవిష్యత్తు పోరాటాలకు మద్దతు ఉంటుందని ప్రకటించారు.
ఇంకా ఈ కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘం నాయకులు దివాకర్, రమేష్,వెంకట్, జగదీశ్, మురళి, తిరుపతి రావు,శ్రీను, జ్యోతి,ఉమా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆర్.కె.కళాశాల విద్యార్థులు ..




**పార్వతీపురం,పెన్ పవర్,(నవంబర్ -22)** జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు పార్వతీపురం పట్టణానికి చెందిన ఆర్కే, జనహిత విద్యాసంస్థల కరస్పాండెంట్ పూడు రామకృష్ణ తెలిపారు. జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో జరిగిన హ్యాండ్ బాల్ స్టేట్ మీట్ లో తమ కళాశాల చెందిన ఎస్.జాహ్నవి, ఎస్. నిత్యశ్రీ, ఎన్.జ్యోత్స్న విజయం సాధించారన్నారు. జనవరి 9వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న జాతీ స్థాయి పోటీలకు ఎస్ . నిత్యశ్రీ, ఎన్. జ్యోత్స్న ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి. భూపాల్, ఏవో డి. వాసుదేవరావు, వైస్ ప్రిన్సిపల్ కే.బాలాజీ, తెలుగు అధ్యాపకులు వంగల దాలినాయుడు తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు కైవసం చేసుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఎన్ పిసీఐ లింకు కోసం పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించండి

● కొయ్యూరు సబ్ పోస్ట్ మాస్టర్ బి. వీరభద్రరావు



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 22:** ఎన్ పిసీఐ లింకు కోసం తమ పరిధిలోని ఖాతాదారులంతా తమ పోస్ట్ ఆఫీస్ను సంప్రదించాలని కొయ్యూరు సబ్ పోస్ట్ మాస్టర్ బి. వీరభద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.
కేంద్ర రాష్ట్ర పథకాలు తప్పకుండా పొందాలంటే తప్పనిసరిగా ఎన్ పి సి ఐ మ్యాపర్ లో ఆధార్ను బ్యాంక్ అకౌంట్ కు లింక్ చేయకపోతే వెంటనే తమ పోస్ట్ ఆఫీస్ కి వచ్చి ఐపిపిబి అకౌంట్ ఓపెన్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ అకౌంట్ ఓపెన్ చేసుకునేందుకు కేవలం ఆధార్ నెంబర్, సెల్ ఫోను ఉంటే సరిపోతుంది అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను డిబిటి ద్వారా పొందాలంటే తప్పనిసరిగా ఈ అకౌంట్ ను ఓపెన్ చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ వీరభద్రరావు వివరించారు. దీనివలన ఉపాధి హామీ పథకం, తల్లికి వందనం తదితర పథకాలతో పాటు ఫోన్ పే తదితర సౌకర్యాలను పొందేందుకు ఉపయోగపడుతుందని పోస్ట్ మాస్టర్ వివరించారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిబ్బంది నాగూరు తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అడ్డంకులను తొలగించండి కలెక్టర్ సారూ..!

● రోడ్ల నిర్మాణాలకై జిల్లాకలెక్టర్ ని వేడుకొన్న బూదరాళ్ల వాసులు



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 22:**
అటవీ శాఖ అడ్డంకులతో నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాలను పునరుద్ధరించేలా, అటవీ శాఖ అడ్డంకులను తొలగించాలని జిల్లా కలెక్టర్ ను మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ వాసులు కోరారు.మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, పరిధిలోని నిర్మాణ దశలో ఉన్న 11 రహదారులకు గానూ నిర్మాణ పనులను అటవీ శాఖ అధికారులు నిలిపివేయించారన్నారు. ఈ మేరకు శుక్రవారం పాడేరులో జరిగిన మీ కోసం కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్, దొడవగొయ్యి, బొడ్డుమామిడి, కొర్రపాడు, సల్దిగెడ్డ, తూములోవ, కొత్తపల్లి గ్రామస్థులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించడంతో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే పనులు పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారని వార్డ్ మెంబర్ సంజీవ్ తెలిపారు పిట్టలపాడు, కుసుకూరు (భగత వీధి)గ్రామాల సమీపంలో నున్న వంతెనలకు నిధులు మంజూరు చేయాలనీ, బాలరేవుల, గరిమండ గ్రామాలలో నున్న హెల్త్ సబ్ సెంటర్స్ కు , పక్కాభవనాలు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని, 8000 వేల మంది జనాభా గల పంచాయితీకి 20 పడకల ఆసుపత్రిని బాలరేవుల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, పోతవరం, రాజులపాడు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని వినతిపత్రం ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రమేష్, శివ, రామారావు, అప్పారావు, రాజు, సురేష్, చిట్టిబాబు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలిచ్చి, రూ.5 లక్షల నిధులివ్వాలి

● తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ కు సిపిఐ నేతల వినతి



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 22:** గ్రామీణ ప్రాంతాల్లో అర్హులకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలకు రూ.ఐదులక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సీనియర్ నాయకులు శివలంక కొండలరావు, పార్టీ మండల మాజీ కార్యదర్శి గండేపల్లి నూకరాజు, రైతు సంఘం నాయకులు వియ్యపు నానాజీ, దర్శి సతీష్, మాదల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కె.లక్ష్మి, సుర్ల వెంకన్నదొర తదితరులు పాల్గొని తాసిల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ – పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయని, ఇళ్ల నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇటువంటి తరుణంలో ఇళ్ల నిర్మాణాలకు రూ. 5 లక్షల వరకు ప్రభుత్వం నిధులు ఇచ్చి, తద్వారా పేదవారి సొంతింటి కలను సాకారం చేయాలని వారు కోరారు.

## ప్రభుత్వం రాయితీ పై మంజూరి చేస్తున్న గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

ఎంపిడిఓ జె.ఉమామహేశ్వరి ..



**కురుపాం ,పెన్ పవర్,(నవంబర్- 22)**ప్రభుత్వం రాయితీ పై మంజూరి చేస్తున్న గోకులం షెడ్ల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఉమామహేశ్వరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న గోకులం షెడ్లు పనులను ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధిహామీ నిధులతో మంజూరు చేస్తూ రైతులకు షెడ్లు నిర్మాణానికి రాయితీని కల్పిస్తుందని కావున పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గోకులం షెడ్లను శరవేగంగా నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ పి. బావాజీ , జె ఈ నారాయణమూర్తి ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీటిసి నిధులతో 50 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీలో గోవాడ గ్రామం నందు జడ్పీటిసి నిధులతో సుమారు 50 మీటర్ల సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, వైస్ ఎంపీపీ లోత దేముడు కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు.సుమారు రెండు లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్లు వారు మీడియాకు తెలిపారు.

## కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి భద్రాచలం పాదయాత్ర






**గాజువాక : పెన్ పవర్ నవంబర్ 22:**వార్డ్ కార్పొరేటర్ గోవింద రెడ్డి తో పాటు సుమారు 20 మంది కార్యకర్తలు ఆయనతోపాటు పాదయాత్ర పాల్గొన్నారు.భద్రాచలం పాదయాత్ర మూడోరోజు
తెల్ల జామున 5 గంటలకు నక్కపల్లి వద్ద పాదయాత్ర ప్రారంభమై పాయకరావుపేట తుని మీదుగా అన్నవరం దగ్గర రాత్రి 7:30 లకు పాదయాత్ర ముగుస్తుందని, పాదయాత్రలో సంఘీభావం తెలిపిన జీవీఎంసీ 95 వార్డ్ కార్పొరేటర్ మమ్మును దేవుడు ,77 వార్డ్ జనసేన నాయకులు మంత్రి రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నామవరం నుండి గోవింద రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కాకి గోవింద రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

## ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు

పలు సమస్యలపై చర్చ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 22:**పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును గూడెం కొత్త వీధి మండల వైసీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని లకవరపుపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్,ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, వైసిపి నాయకులు నరేష్, సిరిబాల రామారావు మరియు చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారావు ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలను గురించి వివరించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటామని అన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

● 87వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్






**గాజువాక: పెన్ పవర్ నవంబర్ 22**
గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం , ఏ.ఎమ్. హెచ్. ఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు,జీవీఎంసీ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి గాంధీ బొమ్మ సెంటర్ నుండి వడ్లపూడి హైవే వరకు ప్లాస్టిక్ నిషేధంపై ప్లాకార్డ్స్ మరియు బ్యానర్స్ తో నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగ్ మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని వాటికీ బదులుగా గుడ్డ లేక నారసంచులు వాడాలని ప్లాస్టిక్ ను ఎక్కువ వినియోగించడం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ప్లాస్టిక్ భూమిలో ఇంకడానికి కొన్ని ఏళ్ళు పడుతుందని దానివల్ల భూమి సాంద్రత తగ్గి వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతున్నాయని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు వలన భూమి నీరు గాలి కాలుష్యం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు ఆనందకుమార్,గెద్దాడ రాంబాబు, కడుపుట్ల శ్రీను ,చెక్రి, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయం సిబ్బంది,మూర్తి,శ్రీను, తిరుమల నగర్ అసోసియేషన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ లో భీమిలి ఎమ్మెల్యే గంటా

- పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి
- బృహత్ ప్రణాళిక అవసరం
- తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టాలి
- దేవస్థానం అధికారులిచ్చిన సమాచారం అస్పష్టంగా ఉంది

**భీమిలి, పెన్ పవర్,నవంబర్ 22. :** పంచ గ్రామాల భూ సమస్యకు నిర్దిష్ట గడువు నిర్దేశించుకుని ఆ సమయంలోగా పరిష్కారమ య్యేలా ప్రణాళిక రూపొందించాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని భీమి లి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. సింహాచలం బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులు వారి కట్టడాల వెనుక ఆనుకుని ఉన్న స్థలాలను కలుపుకుని చేపట్టే నిర్మాణాలకు దేవస్థానం, జి.వి.ఎం.సి. అధికా రుల నుంచి అభ్యంతరం లేకుండా చూడాలన్నా రు. శాశ్వత నిర్ణయం వచ్చే లోపు ఇళ్ల రిపేర్లకు అనుమతులిచ్చి తాత్కాలిక ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ 100 గజాల లోపు విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకున్న వేలాది మందికి చెందిన ఈ సమస్యను 2014 జూన్ 12 న విశాఖలో జరిగిన మొదటి మంత్రివర్గ సమావే శంలో చర్చించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధ్యమైనంత త్వరగా పంచ గ్రామాల భూ సమస్య పరిష్కరించాలని ఆదేశించారన్నారు. సమస్య కోర్టులో ఉందన్న అధికారుల సమాధానం అస్పష్టంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయిదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న పంచ గ్రామాల భూ సమస్య ప్రతి ఎన్నికల్లోనూ ప్రధాన హామీగా ఉంటుందని, ఈసారి కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందనే ఆశతో భారీ మెజారిటీలతో గెలిపించారని పేర్కొన్నారు. కోర్టుల్లో వీక్ కౌంటర్లు వేసి ఎకరాల్లో భూములను ప్రైవేట్ వ్యక్తుల పరమయ్యేలా చేశారని చెప్పారు. 50 గజాలు, 100 గజాల్లో ఇళ్లు కట్టుకున్న వారు మరమ్మత్తులు లేక చిన్నపాటి వర్షం కురిసినా భయపడాల్సి వస్తుందన్నారు. పట్టా ఇవ్వడంలో ఒక అధికారి చేసిన తప్పిదం వేల మందికి శాపమైందన్నారు. దేవస్థానం రెగ్యులరైజ్ చేయబోయే 12,419 కట్టడాలకు ప్రత్యామ్నా యంగా ఇవ్వబోయే ప్రభుత్వ భూముల బదలాయింపు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందిస్తూ రూ.5,377 కోట్ల విలువైన ప్రత్యామ్నాయ భూములు దేవస్థానానికి ఇస్తున్నట్టు హైకోర్టుకు నివేదించి, 12,419 కట్టడాల రెగ్యులరైజ్ చేస్తామని తెలిపారు. పంచ గ్రామాల భూ సమస్యపై విశాఖలో ఎమ్మెల్యేలు, అధికారుల తో సమావే శం ఏర్పాటు చేస్తామన్నారు. ఖాళీ స్థలాలకు గతంలో రేట్లు నిర్దేశించామని వెల్లడించారు. భూ సమస్య పరిష్కార అంశాలను వంశపారంపర్య ధర్మకర్తల కుటుంబంతో కూడా మాట్లాడతానని చెప్పారు.



## నడింపాలెంలో ఇంటింటికి కుళాయిలు

జలజీవన్ కుళాయిలు ప్రారంభిస్తున్న నడింపాలెంసర్పంచ్



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 22:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరు అయిన జలజీవన్ మిషన్ కుళాయిలను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని నడింపాలెం సర్పంచ్ పనసల వెంకటలక్ష్మి, భర్త పనసల రామ్ అన్నారు. శుక్రవారం నడింపాలెంలో జలజీవన్ మిషన్ ద్వారా మంజూరు అయిన కుళాయిలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అందరికీ మంచినీళ్లు అందించి ఆరోగ్యంవంతంగా ఉండాలన్నదే ప్రభుత్వం యొక్క ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా అధ్యక్షురాలు గాం రమాదేవి, గాం చిన్నబ్బాయి, గాం బుజ్జి బాబు, జి రాజు, ఎస్ సింహాచలం, జి బోడి బాబు, ఎం కృష్ణ, ఎం బాలరాజు, జి వెంకటేష్, వార్డు మెంబర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వంపూరు గంగులయ్యకు సముచిత స్థానం కల్పించాలి

- పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ
- మండల జనసేన పార్టీ నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 22:** అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న డాక్టర్ వంపూరు గంగులయ్యకు జనసేన పార్టీ నాయకత్వం, కూటమి ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించాలని గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీకి చెందిన జనసేన పార్టీ సర్పంచ్ కృష్ణవంశీ, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వీరోజి త్రిమూర్తులు, వార్డు సభ్యులు బాలరాజు,పి.రాజు బాబు కోరారు.జనసేన పార్టీ ప్రారంభం నుండి జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అంకుటిత దీక్షతో పని చేశారని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, నేడు అల్లూరి జిల్లాలో జనసేన పార్టీ వృద్ధికి కారణమైన వారిలో గంగులయ్యే ప్రధముడని కావున పార్టీ అధినాయకత్వం, కూటమి ప్రభుత్వం పునరాలోచించి గంగులయ్యకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరారు.

## మాజీ వీ.సీ ప్రసాద్ రెడ్డి పై విచారణ చేపట్టాలి

- రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి వినతిపత్రం పల్లా శ్రీనివాస్
- కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలతో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం,పెన్ పవర్,నవంబర్ 22 :**ఆంధ్ర యూనివర్సిటీ మాజీ బీసీ ప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రాష్ట్ర మంత్రివర్యులు లోకేష కి వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేల తో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీని భ్రష్టు పట్టించిన మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి పై తగు చర్యలు చేపట్టాల్సిం దిగా కోరారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన అనేక విషయాలపై చర్యలు తీసుకోవా లని విన్నవించారు. ఆంధ్ర యూనివర్సిటీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యాలయం గా తయారుచేసిన ఘనత అప్పటి వీసి ప్రసాదరెడ్డి గొప్ప తనం అని అన్నారు. ఎన్నికల్లో అభ్యర్థి ఎన్నిక నుంచి, ఎలెక్షన్ జరిగేంత వరకు కీలక పాత్ర పోషించిన విషయాన్ని మంత్రి కి తెలిపా రు.నిబంధనలకు విరుద్ధంగా అనేక కార్యక్రమా లు చేపట్టి , విద్యా వ్యవస్థ కు రాజకీయ రంగు పులిమిన ఇలాంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన నాయుడు, ఈస్ట్ ఎమ్మెల్యే రామకృష్ణ బాబు, వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు అకాల మృతి.....

- మాజీ ఎమ్మెల్యే ముత్యాల పాప,పలువురు మండల నాయకులు నివాళులు......





**నాతవరం పెన్ పవర్ (నవంబర్ 22):** నాతవరం మండలం గుమ్ముడుగొండ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి నూకరాజు అకాల మృతి చెందారు.గురువారం సాయంత్రం అపస్మారక స్థితికి చేరుకోవడంతో విశాఖ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు.శెట్టి నూకరాజు 18 సంవత్సరాల వయస్సు నుంచే రాజకీయంలో వచ్చి ఎన్నో పదవులు సాధించారు,వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ గా మండల పార్టీ అధ్యక్షుడిగా, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గా ఎన్నో పదవులు చేశారు.నూకరాజు మరణం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తీరని లోటని కొంతమంది అన్నారు.

నూకరాజు భౌతిక కాయానికి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప, నర్సీపట్నం చింతకాయల సన్యాసిపాత్రుడు, మండల శ్రేణులు ఘనంగా నివాళి అర్పించారు.అదే విధంగా నియోజకవర్గంలోని పలువురు నాయకులు రాజకీయాలకు అతీతంగా గుమ్ముడుగొండ చేరుకొని నివాళి అర్పించారు. గుమ్మడి కొండ గ్రామంలో ఒక మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని అంటున్నారు.

## వైద్య ఖర్చులకు 'వాసుపల్లి' రూ.5వేల సాయం



**విశాఖ దక్షిణం ,పెన్ పవర్,నవంబర్ 22. :**ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న విశాఖ దక్షిణ వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ శుక్రవారం మరో సాయానికి ముందుకొచ్చారు. జీ.వీ.ఎం.సీ 37 వ వార్డు జాలరి పేట కు చెందిన బుంగ ముత్యాల మ్మ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆమె వైద్య ఖర్చులకు సంబంధించి వాసుపల్లి రూ. 5,000 వేల ఆర్థిక సాయం అందజేసి ఆదుకు న్నారు. ఆశీలుమెట్ట కార్యాలయంలో ఈ మేరకు బాధితురాలకు నగదు అందజేసి భరోసా ఇచ్చా రు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ కష్టం గా ఉన్న తరుణంలో అనారోగ్య సమస్యల తో ఇబ్బందులు పడుతున్న విషయం వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి రావడంతో సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో 27 వార్డు అధ్యక్షులు సర్వే శ్వర్ రెడ్డి, నీలం వేప చెట్టు మాజీ చైర్మన్ బొరా విజయలక్ష్మి , బోరా శ్రీనివాసరావు , గన గల్ల రామరాజు , చింతకాయల వాసు, ఆకుల శ్యామ్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వై .గొందిపల్లి లో గ్రామస్తుల శ్రమదానం తుప్పల తొలగింపు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో వై. గొందిపల్లి గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈవో పిఆర్డి పాపారావు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న యువత గ్రామస్తులు శ్రమధానంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించారు. ఈ సందర్భంగా ఈవో పి ఆర్ డి పాపారావు మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనటం వలన అనారోగ్య సమస్యల నుండి రక్షింపబడినవారిమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వినోద్, శాంతి, పద్మ, దుర్గారాణి, పరమేష్,ఇతర సచివాలయం సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి






- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన సిపిఐ నాయకులు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్ నవంబర్ 22:** గిరిజన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా నాయకులు అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఓల్డ్ బస్టాండ్ వద్ద నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ నిరుపేదల నిరసనలతో ఐటీడీఏ అట్టుడికింది. జిల్లా కార్యవర్గ సభ్యులు బిమలమ్మ,సింహాచలం, సమితి సభ్యులు జల్లి రాజబాబు పాల్గొని మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఇంతకాలం అవుతున్న ప్రజలకు కనీస అవసరాలు అయినా కూడు గూడు గుడ్డ లాంటి కనీస అవసరాలు కూడా గిరిజన ప్రజలకు అంధకపోవడం చాలా దారుణమని, నిరుపేద గిరిజనులు ఇప్పటికీ సరైన గృహాలు నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉండడం చాలా బాధాకరమన్నారు. గిరిజన ప్రాంతంలో కేంద్రం నుంచి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఎంతో మేలు చేస్తున్నాం అనిగొప్పలు చెప్పడం తప్ప గిరిజనులకు ఇసుమంత మంచి జరిగిన సందర్భాలు కనబడుటలేదన్నారు. కేటాయించిన ఇళ్లకు గానీ ఇంటి స్థలాలకు గాని ప్రోత్సాహకం ఏమాత్రం లభించట్లేదని ఇప్పటికీ గిరిజన ప్రాంతంలో సుమారు 80 శాతం మంది గిరిజనులు గృహాలు లేక మట్టి ఇళ్లలో నివసిస్తున్నారని, అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించాలని, ఇల్లు నిర్మించుకోవడానికి5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని అన్నారు.నిలువ నీడలేనినిరుపేద గిరిజనులకు ఇల్లు స్థలాలు కేటాయించాలన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను నిరుపేద గిరిజనులకు పట్టాలు ఇప్పించాలని గిరిజనుల అభ్యున్నతికిపాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పాడేరు మండల కార్యదర్శి కాడేలు చంటిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సెంటున్నరా ఇంటి స్థలాలకు సంబంధించి పట్టాలు ఇచ్చినప్పటికీ ఆ స్థలాలు ఎక్కడున్నాయో చూపించలేని పరిస్థితుల్లో జిల్లా అధికారులు ఉన్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణాలకు ఒక సామాజిక వర్గానికి మాత్రమే 1,80,000 మంజూరు చేయడం జరిగిందని మిగిలిన గిరిజన కులాలకు గృహ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా యావత్ గిరిజన ప్రజల పట్ల వివక్షత చూపించడం జరిగిందని అన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెట్లు కేటాయిస్తామని 4 లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు విషయంలో గానీ గృహ నిర్మాణాల విషయంలో గానీ ఏ ఒక్కరికి కూడా ఇంటి స్థలాలు, నిర్మాణానికి సంబంధించిన నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఈ గిరిజన ప్రాంతంలో అర్హులైన గిరిజనులకు ఇప్పుడు సెంట్లు ఇంటి స్థలం గృహ నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించే వరకు అలుపెరగని పోరాటం సాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అమర్ ప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు తనీష్,ఏఐటియుసి నాయకులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 1 నుండి మండలంలో పాలిథిన్ కవర్ల నిషేధం-ఎంపీడీవో ఉమామహేశ్వరరావు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని డిసెంబర్ 1 నుండి పాలిథిన్ కవర్ల నిషేధాన్ని అమలుచేస్తున్నామని గూడెం కొత్తవీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు తెలిపారు.అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి,అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలోనూ వారపు సంతలలోనూ పాలిథిన్ కవర్ల నిషేధంపై విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని,ఈ మేరకు పెదవలస గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది పెదవలస వారపు సంతలో పాలిథిన్ కవర్ల నిషేధం గురించి వర్తక సంఘానికి తెలియజేసి డిసెంబరు ఒకటి నుండి సంతల్లో గాని గ్రామాలలోని కిరాణా, కాఫీ హోటల్ వంటి వాణిజ్య సముదాయాల్లో గాని ఎటువంటి పాలిథిన్ కవర్ల వినియోగం అమ్మకాలను నిషేధించాలని ప్రచారం చేయించడం జరిగిందని,ఈ మేరకు అన్ని గ్రామ పంచాయతీలు సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయి ఆదేశాలను జారీ చేయడం జరిగిందని డిసెంబర్ 1 నుండి ఎటువంటి పాలిథిన్ కవర్ల వినియోగం చేయకూడదని ముందుగానే ప్రచారాన్ని చేపడుతున్నామని ఈ మేరకు పెదవలస సంతలో ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.

# కిశోరి వికాసం శిక్షణ సదస్సులో

- కిశోర బాలికల చదువు,ఆరోగ్యంపై అధికారులు శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్టణం నవంబర్ 22 :** కిశోర బాలికల ఆరోగ్యం, చదువుపై అధికారు లు శ్రద్ధ వహించాలని, వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అందరూ బాగా చదువుకునేలా.. ఉన్నత స్థానాలకు చేరుకునేలా తర్ఫీదు ఇవ్వాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై జిల్లా స్థాయి శిక్షణ సదస్సు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. అధికారులు తమ కర్తవ్యాలను విధిగా నిర్వర్తించాలని, కిశోర బాలికలకు అన్ని విధాలుగా రక్షణగా నిలవాలని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, వైద్య పరమైన సేవలనందిం చాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, ఇతర వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని, ఆరోగ్యపరమైన అన్ని జాగ్రత్తలను వారికి సూచించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ డైరెక్టర్ జి. జయదేవి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్.రాధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మీ, మహిళా పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మల్లీశ్వరి, ఆనందపురం ఎంపీడిఓ జానకి, జి.సి.డి.ఓ కలీషా బేగం, జిల్లా ఒకేషనల్ అధికారి రాధ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమత, డాక్టర్ జీవన్ రాణి, ఐ.సి.పి.యు ప్రతినిధులు ఆనంద్, అనీజా, మమత, శకుంతల, అప్ హెూల్డ్ సంస్థ ప్రతినిధి డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధికి దెబ్బతీసే చర్యలు మానుకోవాలి

- జీ.వీ.ఎం.సీ పోలీసు డిపార్ట్మెంట్లు
- తోపుడుబండ్లు,చిల్లర వ్యాపారస్తులకు ఉపాధి రక్షణ కల్పించాలి
- జీ.వీ.ఎం.సీ పోలీస్ డిపార్ట్మెంట్లో జోన్లు వారి గా కమిటీలు వేసి చర్చించాలి'
- తోపుడు బళ్లు చిరు వ్యాపారస్తులకు వాణిజ్య సముదాయాలు నిర్మించి ఇవ్వాలి



**ములగాడ,పెన్ పవర్, నవంబర్ 22 :**
తోపుడు బండ్లు చిల్లర వ్యాపారస్తు లా జీవనో పాధికి దెబ్బతీసే చర్యలు జీవీఎంసీ పోలీసు వారు మానుకోవాలని హాకర్స్ సంక్షేమ సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, కసిరెడ్డి సత్యనా రాయణ, పప్పు అప్పారావు అన్నారు. శుక్రవా రం గాజువాక హాకర్స్ సంక్షేమ సంఘం కార్యాల యంలో గౌరవ అధ్యక్షులు కసిరెడ్డి సత్యనారా యణ, కార్యదర్శి పప్పు అప్పారావు, మీడియా తో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2004వ సంవత్సరంలో విడుదల చేసిన నేషనల్ షా పాలిష్ అండ్ అర్బన్ స్టేట్ వెండర్స్ చట్ట ప్రకారం అమలు చేయవలసిందిగా సుప్రీంకోర్టుని ఆశ్రయించామని సుప్రీంకోర్టు బతుకుతెరువు జీవనోపాధి రక్షణ మరియు క్రమబద్ధకరణ చట్టం 20013లో జీవో తీసుకువచ్చిందని ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో 2014 సంవత్సరం లో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల కు కూడా గైడ్లైన్స్ ఇస్తూ జోన్లు ఏర్పాటు చేయ మని తెలిపిందని తెలిపారు. గైడ్లైన్స్ ప్రకారం కొన్ని రాష్ట్రాల్లో జోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే జీవీఎంసీ వారు ఆధ్వర్యంలో కూడా సర్వే జరిపి తోపుడు బండ్లు చిరు వ్యాపారస్తులకు, వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. తోపుడు బండ్లు చిరు వ్యాపారస్తులకు ఉపాధి రక్షణ కల్పించకుండా, హాకర్స్ జోన్లు ఏర్పాటు చేయకుండా రోడ్లపై వ్యాపారం చెయ్యనివ్వకుండా పోలీసు వారు దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమని అన్నారు. పోలీసులు ఏకాభిప్రాయంతో రోడ్డుపై జీవనాపది సాగిస్తున్న వందలాది మంది తోపుడువళ్ళు, చిల్లర వ్యాపారస్తులు, తట్టలు పెట్టుకునే అమ్మే వారిపై హుకుం జారీ చేస్తున్నారని మండిపడ్డారు. కణితి మెయిన్ రోడ్డు వెడల్పు పెంచి వారికి ఆరు అడుగులు భారీ కేడ్లు మార్కింగ్ ఇవ్వడం జరిగిందని అందులోనే వ్యాపారం సాగిస్తారని, ప్రజలు ఎవరికీ కూడా ట్రాఫిక్ ఇబ్బంది కలిగించేలా వ్యాపారాలు చేయరని అధికారులు రోడ్డుపై జీవించే వారిపై సానుకూలంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గాజువాక మార్కెట్ చాలా పురాతనమైనది ప్రజలకు అనుకూలంగా మార్కెట్ సముదాయాన్ని ఏర్పాటు చేస్తామని గత ఎమ్మెల్యే ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తా అప్పారావు, సంఘం సభ్యులు కె. అచ్యుత్ రావు ,ప్రసాద్, సతీష్ రెడ్డి, జీ.జానీ, ఏ. శ్రీను,వరద శంకర్,జీ.రాజు, తదితరులు పాల్గొన్నారు.లి

# సోలార్ సంబంధిత పథకాల ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి





- పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా బహుళ ప్రయోజనాలు
- సోలార్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి
- ఏపీ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏయూలో మూడు రోజుల పాటు ఎక్స్పో
- సోలార్ వినియోగం ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఎం.పీ గొల్ల బాబూరావు

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్టణం నవంబర్ 22 :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాకారంతో అమలవు తున్న పీఎం సూర్యఘర్ (ముఫ్త్ బిజ్లీ యోజన), పీఎం కుసుమ్(ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జ సురక్ష ఈవమ్ ఉత్థాన్ మహాభియాన్) పథకాల ద్వారా వినియోగదారులకు ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సోలార్ వినియోగం ద్వారా పొదుపు పెరుగుతుందని, ఆర్థిక ప్రయోజనాలు కూడా ఒనగూరుతాయని అన్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా సాధారణ వినియోగదారులకు, కుసుమ్ పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, కావున వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని సీఎండీ ఈ సందర్భంగా కోరారు. ఆంధ్రా యూనివర్శిటీ మద్దిలపాలెం మైదానంలో ఏపీ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీ నెక్స్ట్ పేరుతో ఏర్పాటు చేసిన సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీ ఎక్స్పో - 2024ను సీఎండీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్పో ఉద్దేశాలను, ఆవశ్యకతను తెలియజేశారు. తయారీదారులు, వ్యాపారులు, సరఫరాదా రులు, పరిశ్రమ సంబంధిత నిపుణుల సముదా యంతో ఏర్పడిన మంచి వేదికగా ఎక్స్పోను అభివర్ణించారు. ఈ క్రమంలో వివిధ కంపెనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కౌంట ర్లను ప్రారంభించి సోలార్ విద్యుత్ సంబంధిత పరికరాలను పరిశీలించారు. వాటి వినియోగ తీరు, ప్రయోజనాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.డిస్కమ్ పరిధిలో ప్రతి ఒక్క వినియోగదారుడికీ సోలార్ విద్యుత్ ఇవ్వాల న్నదే తమ లక్ష్యమని, దాని మేరకు విశాఖప ట్టణం వేదికగా ఎనర్జీ అసోసియేషన్ సౌజన్యం తో మూడు రోజుల (నవంబర్ 22, 23, 24న) పాటు ఎక్స్పో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఇప్పటికే దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని గుర్తు చేశారు. 11 జిల్లాల పరిధిలో గ్రామ, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేశామని, పంచాయతీ రాజ్, డ్వాక్రా గ్రూప్ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ముందుకెళు న్నామని పేర్కొన్నారు. 10 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంతో సేవలందిస్తున్నామని, ఇప్పటి వరకు 40వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. అయితే ఈ సంఖ్య ఇంకా పెరగాల్సి ఉందని సీ.ఎం.డీ అభిప్రాయప డ్డారు. విశాఖ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఏయూ మైదానంలో ఎక్స్పో ఏర్పాటు చేశామని దీనిని అందరూ సద్వినియోగం చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేస్తున్న విద్యుత్ సంబంధిత పథ కాల ద్వారా వచ్చే వినియోగ దారులు రాయితీ లను పొందవచ్చని ఈ సందర్భంగా సీఎండీ పేర్కొన్నారు.ఎక్స్పో చివరి రోజు (24న) ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొని సౌర విద్యుత్ పై తమ ప్రతిభతో నూతన ఆవి ష్కరణలు ప్రదర్శిస్తారని ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు హేమ కుమార్ తెలిపారు. విశాఖ ప్రజలందరూ ఎక్స్పోలో పాల్గొని సౌర విద్యుత్, సూర్యఘర్, కుసుమ్ పథకాలపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోలార్ సంబంధిత పథకాల ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ఎం.పీ గొల్ల బాబూరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో అమలవు తున్న సోలార్ సంబంధిత పథకాల ద్వారా వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు కలగటంతో పాటు, చాలా మంది చదువుకున్న యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు పేర్కొన్నారు. ప్రభుత్వాలు మంచి పాలసీలు అమలు చేస్తున్నాయని, దీని ద్వారా తక్కువ ధరకే వినియోగదారులకు విద్యుత్ సౌకర్యం లభిస్తోందని గుర్తు చేశారు. విశాఖపట్ట ణం వేదికగా ఇలాంటి ఎక్స్పోలు రావటం శుభపరిణామం, ప్రజలందరూ ఈ వేదికను వినియోగించుకోవాలని ఎంపీ సూచించారు. ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు హేమ కుమార్, జనరల్ సెక్రటరీ రామమోహన్ రావు, ఉపాధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి జయబాబు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, నెడ్కాప్ అధికారులు, సీఐఐ, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ బ్యాంకుల, కంపెనీల ప్రతినిధు లు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైనిక్ బోర్డ్ నిరంతరం





- సైనికుల కుటుంబాల సంక్షేమానికి కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 22.** :సైనికుల కుటుంబాల సంక్షేమానికి జిల్లా సైనిక్ బోర్డ్ నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా సైనిక బోర్డు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ అధ్యక్షతన జిల్లా సైనిక్ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధ వితంతువులు/యుద్ధంలో అంగవైకల్యం పొందిన సైనికు లకు ఇళ్ల స్థలాలు మంజూరు, ఇంటిగ్రేటెడ్ సైనిక్ భవన్ భూమి కేటాయింపు, గ్యాలంటరీ అవార్డు విన్నర్స్ వారికి ఎక్స్గ్రేషియా మంజూరుకు చర్య లు తీసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ని ఆదేశించారు. అదే విధంగా జిల్లా సైనిక సంక్షే మ కార్యాలయం నందు వాచ్మెన్ పోస్ట్ భర్తీ తది తర అంశాలను సమీక్షించి అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూ ర అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి బి.హెచ్ భవా ని శంకర్, లెఫ్టినెంట్ కల్నల్ ఎస్. ఎం. భాష, జి ల్లా సైనిక సంక్షేమ అధికారి జి. సత్యానందం, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిరి వినాయక ఆలయ తిరువీధి మహెూత్సవం లో : డాక్టర్ కందుల



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, నవంబర్ 22** :అల్లిపురం , నేరేళ్ళ కోనేరు వీధిలో శ్రీ సిరి వినాయక ఆలయం 22వ వార్షిక మహెూత్సవ ములు సందర్భంగా ఆలయ అభివృద్ధి సంఘం శుక్రవారం స్వామి వారి తిరువీధి మహెూత్సవా లు నిర్వహించారు.విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు,32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నగరాజు కుటుంబం ఈ ఊరేగింపు సేవలో పాల్గొంది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వామి వారి 22వ మహెూత్సవాలు సందర్భంగా నిర్వహిస్తు న్న ఈ కార్యక్రమంలో పాల్గోనడం తమకంతో సంతోషంగా ఉందన్నారు.22 నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్ర మాలు నవంబర్ 25 వరకు కొనసాగుతాయ న్నారు. 23న సహస్రనామ కుంకుమార్చన, సహస్ర దీపారాధన ఉంటుందని అన్నారు.

24న పూజాది కార్యక్రమాలు, ప్రసాద వితరణ నిర్విరామంగా సాగుతుందని చెప్పారు.25 న స్వామివారి ఆలయం వద్ద మహా అన్నదాన సమారాధన ఉంటుందన్నారు.గత 21 సంవత్స రాలు ఆలయ నిర్మాణదాతలు, భక్తుల సహాయ సహకారాలతోఎంతో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ 22వ వార్షిక మహెూత్సవాలలో కూడా భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు రమేష్, పలువురు కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపల్లి ఎంపీడీవో ని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22:-** చింతపల్లిలో ఈవోపీఆర్డిగా విధులు నిర్వర్తిస్తూ పూర్తి అదనపు బాధ్యతలతోఎంపీడీవోగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ లు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో సమిష్టిగా భాగస్వాములవుదామన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వనరాజు మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పరంగా సమస్యలు వెలుగులోకి తెచ్చే బాధ్యతను పాత్రికేయులుగా తాము తీసుకుంటామని, వాటిని పరిష్కరించే బాధ్యత ఎంపీడీవో గా తమరు తీసుకోవాలని ఈ సందర్భంగా పాత్రికేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు పెయ్యాల శ్రీనివాసరావు, సత్తిబాబు, గబ్బాడ నాగేశ్వరరావు, అప్పలరాజు, అచ్చిబాబు, సురేష్ పాల్గొన్నారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సిమెంట్ కుర్చీలు వితరణ.



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22:-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణంలో వసతి గృహ వార్డెన్లు, కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఆర్థిక సహాయంతో శుక్రవారం ఏడు సిమెంటు కుర్చీలను బహుకరించి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా విద్యార్థులు కూర్చోవడానికి కళాశాల ఆవరణలో సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేయడం హర్షనీయమని, వీటి ఏర్పాటుకు ఆర్థిక సహాయాన్ని అందించిన బాలికల, బాలుర వసతి గృహ వార్డెన్లు పసుపులేటి వినాయకరావు, గసాడి తిరుపతిరావు అదే క్రమంలో కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కేజియా, కే సంతోషి, జగదీష్ బాబు, గ్రంథాలయ అధికారి తాంగుల జగత్ రాయ్, వి ఈశ్వరరావు, ఎం. నాగేంద్రబాబు, శ్రీనివాస్, పూర్ణ, రమణ, నాగేశ్వరరావు, రవీంద్రబాబు, శివరాం కుమార్, సాగిన నాగరాజు, నాగరాజు, ఎం నాగరాజు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పని సరి.

- బయోమెట్రిక్ ప్రకారంగానే నెలల్లో జీతాలు.
- ఎంపీడీవో ఏవివి కుమార్.



**అనంతగిరి, పెన్ పవర్,నవంబర్ 22 :** మండలంలో గల చిలకల గెడ్డ గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీపీ శెట్టి నేలవేణి, ఎంపీడీవో కుమార్ సందర్శించారు. ప్రభుత్వ పథకాలు అందని రైతులను గుర్తించి తద్వారా వారికి ఎన్.పి.సి.ఐ లింకు బ్యాంకు లేదా పోస్టల్ లో చేయించాలని వారు సూచనలు ఇచ్చారు. సకాలంలో సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలన్నారు. నవంబర్ నెల నుండి బయోమెట్రిక్ విధానంతోనే సచివాలయ సిబ్బందికి జీతాలను చెల్లించానున్నామని తెలిపారు. ఉదయం 10 సాయంత్రం 5 గంటలకు తప్పనిసరి బయోమెట్రిక్ అటెండెన్స్ వేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ వేసుకోలేని పక్షాన విధులకు గై హాజరు అయినట్టు వారికి జీతలను నిలుపుదల చేస్తామని తెలిపారు. హౌస్ హెూల్డ్ జియో టాగింగ్ సర్వే నవంబర్ 25 కల్లా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జనసేన నేత వంపూరు గంగులయ్య పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

- చింతపల్లి జనసేన అధ్యక్షుడు పై చర్యలు తీసుకోవాలి
- ఐదు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు పార్టీ ప్రతినిధుల డిమాండ్!
- జనసేన పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ జనసేన నేత డాక్టర్ వంపూరి గంగులయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసి జనసేన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చింతపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు పై పార్టీ అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా
పాడేరు,జి.మాడుగుల.చింతపల్లి,కొయ్యూరు గూడెం కొత్త వీధి మండలాల అధ్యక్షులు ముఖ్య నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

గిరిజన ప్రాంతంలో జనసేన పార్టీ బలోపేతానికి ఎదుగుదలకు నిర్విరామంగా ఎంతో కృషి చేసిన పాడేరు నియోజకవర్గం ఇంచార్జీ అయిన డాక్టర్ వంపూరు గంగులయ్య పైన చింతపల్లి మండల జనసేన అధ్యక్షులు బుజ్జి బాబు,పార్టీ కార్యక్రమాలకు ఎప్పుడు దూరంగా వుండే కార్యకర్త వాడకాని వినయ్ వాక్యాలు వారి రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పొత్తుల్లో బాగంగా టికెట్ అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తామని కూటమి అధిష్టాన పెద్దలు ముందే చెప్పియున్నారు.

ఇటువంటి సమయంలో జనసేన పార్టీ జిల్లా ఇంచార్జీ గా ఉన్న గంగులయ్య కి జీసీసీ బోర్డు డైరెక్టర్ గా నియమించడం మా పార్టీ జన సైనికులకు,నాయకులకు,
గిరిజన ప్రజానీకానికి పూర్తిగా నిరాశపరిచింది.గిరిజన ప్రజల మనోభావాల దెబ్బతినేలా కూటమి ఆలోచన చేసిందని ఇంకోమారు ఆలోచన చేసి కేటాయింపులు చేయాల్సిందిగా మేమంతా మూకుమ్మడిగా మా పార్టీ అధిష్ఠానానికి తెలియజేసాము. అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదంటారు.అదేవిధంగా మా అభ్యర్థన తెలియజేసాము.మా ఇంచార్జీ గంగులయ్య కూడా అతని ఆవేదన పార్టీ వర్గాలకు తెలియజేశారు.అతన్ని నమ్మిన గిరిజన ప్రజల ఆవేదనని తెలియజేసే ప్రయత్నం చేశారు.అతనికి భావప్రకటన స్వేచ్ఛ వున్నది.అంతే కానీ ఎక్కడ కూడా పార్టీ సిద్ధాంతాలకు గానీ,పార్టీ విధివిధానాలను గానీ విమర్శించలేదు.ఈ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకోకుండా చింతపల్లి మండల అధ్యక్షులు బుజ్జిబాబు, కార్యకర్త వాడకాని వినయ్ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా విమర్శలు చేయడం వారి రాజకీయ పరిపక్వత కి నిదర్శనం.అదే విధంగా కొంతమంది పార్టీ నాయకులమని చెప్పుకునే వాళ్ళు పార్టీ నిర్మాణానికి గానీ,బలోపేతానికి గానీ కృషి చెయ్యారు.ఎక్కడో వుంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తుంటారు.ఈ కోవకే చెందుతారువీళ్ళు.
కేవలం వ్యక్తిగత ఎజెండాతో ముందుకు వెళ్తున్న బుజ్జి బాబు కి ఏ కార్యక్రమాలు పార్టీ పరమైన సమావేశాలు చేయలేనటువంటి వ్యక్తులు తోడయ్యారు.ఇలా ఏరు దాటి తెప్ప తగలేసేతటువంటి వ్యక్తులపై కచ్చితంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందే అని డిమాండ్ చేశారు.అలాగే ఎవరైనా కూడా రాజకీయ శక్తిగా ఎదగడానికి తమవంతు నిస్వార్థ గుణంతో సిద్ధాంతపరమైన ఆలోచనతో ప్రజలను ఆకట్టుకోవాలి. ఇలా పార్టీ నాయకులపై వారు ఏమి మాట్లాడారో ఏ అంశం తెలియజేసారో తెలుసుకోకుండా ఇష్టానుసారం పత్రిక ప్రకటనలు ఇచ్చే వ్యక్తులు జనసేన పార్టీలో ఇమడలేరు.గిరిజన ప్రాంతంలో



జనసేన పార్టీ ఎదుగుతున్న మాట వాస్తవం.ఈ విషయం ప్రత్యర్థులకు కూడా తెలుసు. ఇదే అదనుగా భావించి పార్టీ ఎదుగుదల నచ్చని వ్యక్తులు చేసే ట్రాఫ్ లో ఇటువంటి వారు పడిపోతున్నారు.అలాగే గత ఎన్నికల్లో కూటమి ఓటమికి కారణం అభ్యర్థి ఎంపికలో జరిగిన తప్పులు.ఈ విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందే.అలాగే ఏ పార్టీ అభ్యర్థికి అయినా మెజారిటీ గిరిజన ప్రజలకు పార్టీలకు అతీతంగా నచ్చాల్సి వుంటుంది.ఆ విషయంలో గిరిజన ప్రజలు పూర్తిగా వాస్తవ పరిస్థితులు, అభ్యర్థులు వారి అసలైన వైఖరి నీ చూసి గుడ్డీ కంటే మెల్ల నయమని తప్పని పరిస్థితుల్లో ఎన్నుకున్నారు. అంతే కానీ ఇందులో జనసేన పార్టీ నాయకుల తప్పేమిలేదు. కేవలం గిరిజన ప్రజలు తమకు దక్కిన రాజ్యాధికారం విషయంలో అన్యుల పెత్తనం ఏమిటనేది,వారి ప్రమేయమేమిటనేది వారికున్న ప్రధాన భావన. ఇదిగో ఈ విషయమే కూటమి అభ్యర్థి ఓటమికి ప్రధాన కారణం అయ్యింది.ఇటువంటి విషయాల్లో చైతన్యంలేని కొంతమంది జనసేన పార్టీ నాయకులైన బుజ్జిబాబు తల తిక్క ప్రకటనలు చేస్తూ వైసీపీ ట్రాప్ లో పడిపోయారు. సరదాగ ఫోటో దిగుదామని చెప్పి ఇటువంటి అసంబంద కట్టుకథలు వార్తలు గా రాసి పార్టీ నీ నిర్వీర్యం చేసే కుట్రలు చేసినవారికి జనసేన పార్టీ క్షమిస్తుందంటే కష్టమే! కచ్చితంగా అసలైన వాస్తవాలు,నిజాలు తెలిసేలా మా పార్టీ అధిష్ఠానానికి తెలియజేస్తూనే ఇటువంటి వ్యక్తుల విషయంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని
ఉల్లి సీతారామ్.జిల్లా కార్యదర్శి జనసేన పార్టీ (చింతపల్లి),పాడేరు మండల అధ్యక్షులు నందోళీ మురళీ కృష్ణ,మాసడి భీమన్న (జి.మాడుగుల మండల అధ్యక్షులు),కొయ్యాం బాలరాజు(గూడెం మండల అధ్యక్షులు),గూడెపు లక్ష్మణ రావు (కొయ్యూరు మండల అధ్యక్షులు),గొర్లె వీరవెంకట్ సీనియర్ నాయకుడు, జనసేన పార్టీ ఐటి విభాగం అధ్యక్షులు.అశోక్ సాలెబు. డిమాండ్ చేశారు.అల్లూరి జిల్లా పార్లమెంటు పరిధిలో జనసేన పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ముందుకు వెళుతున్న గంగులయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బుజ్జి బాబు పై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# గుడివాడ గురునాథరావు 23 వ వర్ధంతి

- గుడివాడ గుర్నాథరావు వర్ధంతి ఇవే మా ఘన నివాళులు



**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 22 .:**జీ.వీ.ఎం.సీ పరిధి 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్గీయ మాజీ మంత్రి గుడివాడ గురునాథరా వు 23 వ వర్ధంతి సంద ర్భంగా మింది గ్రామం లో జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద గల గురునాథ రావు విగ్రహానికి పూల మాలవేసి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో కలిసి ఘన నివాళుల ర్పించడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అయినటు వంటి ప్రగాఢ వేణుబా బు మాట్లాడుతూ స్వర్గీయ గుడివాడ గుర్నాథ్ రావు మంత్రిగా పని చేసేటప్పుడు మా వడ్లపూ డి రెహాబిటేషన్ కాలనీలో డ్రైన్లు రోడ్లు సామా జిక భవనాలు మరియు ప్రజలకు అందుబాటు లో ఉండి పనులు నిర్వహించారని నిర్వాసితుల కాలనీ లకు గ్రూప్ రూపు రేఖలు మార్చారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, చిత్రాడ వెంకటరమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శంకర్రావు ,బోండా గోవింద రాజులు, ఎస్ ఈశ్వరరావు, దాసరి అప్పుడు తదితరులు పాల్గొన్నారు.

# గంగులయ్య పై పత్రిక ప్రకటనలు ఇవ్వడం రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం.

జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం.

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22:-** మన్య ప్రాంతంలో జనసేన పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషిచేసిన అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పై పార్టీకి దూరంగా ఉండే కార్యకర్త వాడకాన్ని వినయ్ తో కలసి ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అనుచితంగా పత్రిక ప్రకటనలు ఇవ్వడం రాజకీయ అపరిపత్వతకు నిదర్శనమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాజకీయ సమీకరణాలలో భాగంగా టిక్కెట్ అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులకు, పార్టీ సీనియర్లకు
నామినేటెడ్ పదవులు కేటాయిస్తామని ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన



అధిష్ఠాన పెద్దలు చెప్పిన విధంగా కేటాయిస్తున్న నామినేటెడ్ పదవులలో జనసేన పార్టీ జిల్లా ఇంచార్జీ గా ఉన్న గంగులయ్యను చైర్మన్ వంటి హెూదా కలిగిన పదవులలో కాకుండా జీసీసీ బోర్డు డైరెక్టర్ గా నియమించడం జనసైనికులను నిరాశకు గురి చేసిందన్నారు. గిరిజన ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆలోచన చేసిందని, మరో మారు ఆలోచన చేసి గంగులయ్య కు సముచిత స్థానం కల్పించాలని జనసేన అధినేతను కోరతామన్నారు. అడగనిదే అమ్మైన అన్నం పెట్టదన్నట్లు అధిష్టానాన్ని అడగవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని భావిస్తున్నామన్నారు. గంగులయ్య అతని ఆవేదన పార్టీ వర్గాల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఆయనను నమ్మిన గిరిజన ప్రజల ఆవేదనను తెలియజేసే ప్రయత్నం చేశారాన్నారు. ఎక్కడా పార్టీ సిద్ధాంతాలకు గానీ, పార్టీ విధివిధానాలను ఆయన విమర్శించలేదన్నారు.ఈ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకోకుండా చింతపల్లి మండల అధ్యక్షులు బుజ్జిబాబు, వాడకాని వినయ్ తో కలిసి వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా పత్రికా ముఖంగా విమర్శలు చేయడం వారి రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని, పార్టీ నాయకులమని చెప్పుకునే కొంతమంది పార్టీ నిర్మాణానికి గానీ, బలోపేతానికి గానీ కృషి చేయకుండా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తుండడం సరికాదన్నారు. .కేవలం వ్యక్తిగత ఎజెండాతో ముందుకు వెళ్తూ నాయకులమని చెప్పుకునే వారికి మనుగడ ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. రాజకీయంగా ఎదగడానికి నిస్వార్థ గుణంతో సిద్ధాంతపరమైన ఆలోచనతో ప్రజలను ఆకట్టుకోవాలని, పార్టీ నాయకులపై ఇష్టానుసారం ప్రకటనలు ఇచ్చే వ్యక్తులు జనసేనలో ఇమడలేరని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# డాక్టర్ వంపూరు గంగులయ్యకు సముచిత స్థానం కల్పించాలి

- జీకే వీధి జనసేన పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు
- కొయ్యం బాలరాజు,బత్తుల సిద్ధార్థ మార్క్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 22:** అరుకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్యకు జనసేన పార్టీ ఆది నాయకత్వం, కూటమి ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించాలని గూడెం కొత్త వీధి మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కొయ్యం బాలరాజు, బత్తుల సిద్ధార్థ మార్క్ డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీ బలంగా ఉండటానికి ప్రధాన కారకులు డాక్టర్ వంపూరు గంగులయ్యే అని, ఆయన ఆధ్వర్యంలో జనసేన పార్టీ యువ నాయకులు ఎంతోమంది తయారయ్యారని, యువ నాయకులను



తయారు చేసినది అల్లూరి జిల్లాలో గంగులయ్యే అని,జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలలోనికి తీసుకు వెళ్ళటానికి ఆయన విశేష కృషి చేశారని, అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా రెండు బాధ్యతలను స్వీకరిస్తూ బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని అటువంటి వ్యక్తికి జిసిసి బోర్డు డైరెక్టర్ పదవి ఇవ్వటం జనసేన పార్టీ శ్రేణులలో నిరుత్సాహం నింపిందని, కావున పార్టీ అధినాయకత్వం జనసేన పార్టీ నాయకుల కోరిక మేరకు, గంగులయ్య చేసిన సేవలను గుర్తించి సముచిత స్థానాన్ని ఇచ్చి అల్లూరి జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేయాలని కొయ్యం బాలరాజు, బత్తుల సిద్ధార్థ మార్క్ ఒక ప్రకటనలో కోరారు.

# అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్.

:ఆలయ అభివృద్ధి కి రెండు లక్షలు వితరణ ..



**కురుపాం,పెన్ పవర్,(నవంబర్ -22).**కురుపాం నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మాణం పూర్తైన అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠ ప్రత్యేక పూజల్లో శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్ పాల్గొని పూజలను నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం గా రెండు లక్షల రూపాయలు ను కమిటీ సభ్యులకు అందచేశారు. నియోజక వర్గ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించటం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు,స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# జోన్-4 జోనల్ కమిషనర్ ఆకస్మిక పర్యటన

28 వ వార్డు లో ఎం. మల్లయ్య నాయుడు



**విశాఖ దక్షిణం,పెన్ పవర్,నవంబర్ 22 :**జీ.వీ.ఎం.సీ పరిధి 28 వ వార్డులో పందిమెట్ట, నవరోజి రోడ్డు,దాసపల్ల హిల్స్ రోడ్డు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించడం జరిగింది. ఈ పర్యట నలో ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివార ణ, కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉం డాలని సీజనల్ వ్యాధులు ప్రబలకొండ జాగ్రత్త లు పాటించాలని తెలియజేశారు.
ఈ పర్యటనలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ , సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు శానిటే షన్ సెక్రటరీలు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు

# శిధిల వ్యవస్థకు చేరిన నీటిపారుదల శాఖ ఉప కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలి.

చింతపల్లి మండల సర్పంచ్ ఫోరం అద్యక్షులు దురియా పుష్పలత.



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్22 :-** చింతపల్లిలో నీటిపారుదల శాఖ ఉప కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలని చింతపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ను కోరారు. పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును కలిసిన ఆమె చింతపల్లి పంచాయతీలోని సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలవనరుల శాఖకు సంబంధించిన ప్రత్యేక చిన్న నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయం పాడేరులో ఉండేదని అన్నారు. ఈ శాఖ పరిధిలో ఐదు ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయాలు ఉండేవన్నారు. తద్వారా ఏజెన్సీ 11 మండలాలో చిన్న నీటి పారుదల శాఖకు సంబంధించి అనేక చెక్ డ్యామ్ లు, ఆనకట్టలు, జలాశయంలు నిర్మించడంతో గిరిజన రైతులు వ్యవసాయ అవసరాలకు ఎంతగానో
దోహద పడిందన్నారు. పాడేరులో డివిజనల్ కార్యాలయాన్ని 2011లో విశాఖపట్నం తరలించినప్పుడు అరకు సబ్ డివిజన్



మినహా మిగిలిన నాలుగు సబ్ డివిజనల్ కార్యాలయాలు మైదాన ప్రాంతాలకు తరలించారని అన్నారు. దానితో
చింతపల్లి, గూడెం కొత్త వీధి, కొయ్యూరు మండలాల పరిధిలో చేపట్టిన చెక్ డ్యాములు, ఆనకట్టలు, చెరువులు, జలాశయాలు వంటివి సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. అంతేగాక
చింతపల్లిలో గల నీటిపారుదల శాఖ కు సంబంధించిన భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, ఆ భవనంలో కొంతమంది గుత్తేదారులు సిమెంటు, ఇతర సామాగ్రి పెట్టుకుని, సొంత పనులకు ఉపయోగించుకుంటున్నారన్నారు. శిధిల వ్యవస్థకు చేరిన నీటిపారుదల శాఖ ఉప కార్యాలయం ఏర్పాటుకు తమ వంతు కృషి చేయాలని ఆమె ఆయనను కోరారు.



# గ్రామ వాలంటీర్ల మహార్యాలీకు జయప్రదం చేయండి.

గ్రామ వాలంటీర్ల యూనియన్ మండల అధ్యక్షులు గొల్లోరి దేవా.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 22.**సార్వత్రిక ఎన్నికలో గ్రామ వాలంటీర్లకు 10 వేల వేతనం ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చినా కూటమి నేతలు అధికారంలో వచ్చిన తర్వాత మాట మార్చిన తీరును నిరసిస్తూ నేడు అల్లూరి జిల్లా కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘాలతో ఆధ్వర్యంలో జరిగే మహార్యాలీలో గ్రామవాలంటీర్లు అందరూ విధిగా హాజరై జయప్రదం చేయాలని మండల గ్రామ వాలంటీర్ల యూనియన్ అధ్యక్షుడు జి దేవా అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో గ్రామ వాలంటీర్లకు పదివేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం 6 నెలలు గడుస్తున్నప్పటికీ వాలంటిర్లను యధావిధిగా కొనసాగిస్తారో లేదో స్పష్టమైన హామీ ఇప్పటివరకు ఇవ్వకుండా రోజుకో మాట మారుస్తూ కాలయాపన చేయటం విచారకరమన్నారు. ఈనెల 20వ తేదీన ప్రతిపక్ష వైసిపి నేతలు శాసనమండలిలో గ్రామ వాలంటరీ వ్యవస్థపై ప్రశ్నించడంతో కూటమి మంత్రి డోల బాల వీరాంజనేయులు వైసీపీ ప్రభుత్వం 2023 ఆగస్టు నుండి వాలంటీర్లను ఏలాంటి జిఓ లేదని గ్రామ వాలంటీర్స్ ను ఏ విధంగా కొనసాగిస్తామని ఆయన మాట మార్చడంతో మంత్రి మాట వెనక్కి తీసుకోవాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని దాని నిరసిస్తూ అల్లూరి జిల్లా కేంద్రంలో జరిగే మహార్యాలీ కార్యక్రమాన్ని మండల వాలంటీర్లు విధిగా హాజరై మన సమస్యలు పరిష్కరించు కుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు వంపురు గిద్యోన్, కె గుప్తా, ప్రసాద్, బి సుబ్బారావు, టీ కిరణ్, పి కిరణ్ లు పాల్గొన్నారు.



# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు.ఏ ఓ. కె ప్రవీణ్ .



**కాత్రేనికోన, పెన్ పవర్ నవంబర్ 22:**
రైతులు పండించిన దాన్యం మీరు ఎవరికైనా అమ్ముకోవచ్చుని ఎటువంటి అపోహలు నమ్మవద్దని,దళరులా మాటలు వినోద్దని,రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ఎక్కడైనా అధిక రేట్లు అమ్ముకోవచ్చని,ఒకవేళ ప్రభుత్వానికి అమ్మాలనుకుంటే మండలం ఏర్పాటుచేసిన రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చని మండల అగ్రికల్చర్ అధికారి కె ప్రవీణ్ తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేస్తే 75 కేజీల బస్తాకు 1725 రూపాయలు,ఒక్క క్వింటాకు 2300 రూపాయలు రైతులకు చెల్లిస్తామని తెలిపారు.రైతులు పండించిన ధాన్యం 17 తేమశాతం కన్నా తక్కువగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. రైతు సేవాకేంద్రాల ద్వారా,రైతులు ధాన్యం విక్రయించినట్లియితే 24 నుండి 48 గంటల లోపు తమ ఎకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఏవో కె ప్రవీణ్ అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది పుష్కలంగా ఉన్నారని రైతులు నేరుగా రైతు సేవకేంద్రాల ద్వారా దాని విక్రయించుకోవచ్చని ఏవో కె ప్రవీణ్ తెలిపారు.

# రైతులకు ప్రయోజనం చేకూర్చండి

పౌరసరఫరాల శాఖ వి.సి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 22:**ధాన్యం అమ్మకాల్లో రైతులకు అధిక ప్రయోజనం చేకూరేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ విసి, ఎండి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శుక్రవారం పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాల్లో ఆయన పర్యటించారు. కోతకు వచ్చిన పంట పొలాలు, నూర్పిడి అయిన కళ్ళాలు, రైస్ మిల్లు, సి డబ్ల్యూ సి బఫర్ గోడౌన్ లను సందర్శించారు. రైతులతో, రైస్ మిల్లర్ తో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిలాని సమూన్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర కచ్చితంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెంటపాడు మండలం ప్రత్తిపాడులో కోతకు వచ్చిన పంటను పరిశీలించిన అనంతరం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవి శ్రీ రైస్ మిల్లును సందర్శించి సీఎంఆర్ డెలివరీలను ప్రభుత్వం నిర్ణయించిన 90 రోజులు కాలవ్యవధిలోపు అందించాలని రైస్ మిల్ యాజమాన్యానికి తెలిపారు. అనంతరం తాడేపల్లిగూడెం సి డబ్ల్యూ సి బఫర్ గోడౌన్ ను సందర్శించి బియ్యం డెలివరీ ఎలా జరుగు తుందని తెలుసుకున్నారు. సంబంధిత సిబ్బంది బియ్యం సేకరణ చేసి నిల్వ చేయడంతో పాటు, ఇతర జిల్లాలకు పంపించాల్సి వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణలో గన్నీలు, హమాలీలు, రవాణాలలో ఏ విధమైన అసౌకర్య కలగకుండా రైతులకు ప్రయోజనం చేకూరేలా అధికారులందరూ కలిసికట్టుగా కృషి చేయాలి అన్నారు. ఈయన వెంట జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో ఖతీభ్ కౌసర్ భానో, సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు,డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, తహాశీల్దార్లు ఏడిదకోట శ్రీనివాసు,యం.సునీల్ కుమార్, ఏడిఏ పి.మురళీ కృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారులు,రైతుసేవా కేంద్రం,రెవిన్యూ,సివిల్ సప్లై, వ్యవసాయ శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైబర్ నెట్ ఆపరేటర్ సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్తాను - ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవి రెడ్డి




**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22:-** ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ హెూదాలో
మొట్టమొదటిసారిగా విశాఖపట్నం నెట్వర్క్ ఆపరేషన్ సెంటర్ ను విజిట్ చేయడం జరిగింది. ప్రస్తుత ఉన్న సమస్యలపై ఎలా అధికమించాలి,అలాగే కొత్త కనెక్షన్స్ పెంచడానికి ఏ విధంగా ముందుకెళ్లాలని విధి విధానాలు రూపొందిస్తున్నాం.. రాబోయే రోజుల్లో 50 లక్షల కనెక్టివిటీని పెంచాలని ఈ ప్రభుత్వం యొక్క ఆశయం..
కొంతమంది ఆపరేటర్స్ వచ్చి కలిశారు, వాళ్ళ సమస్యలు మా దృష్టికి తీసుకొచ్చారు సాధ్యమైనంతవరకు పరిష్కరించడానికి మా వంతు కృషి చేస్తాసాని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నెట్వర్క్ ఆపరేషన్ టీం, మార్కెటింగ్ మేనేజర్,సిబ్బంది పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు ఆర్థిక ఆసరా..

**రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 22:**తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తప్పనిసరిగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని దీనివలన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ రమేష్ నాయుడు అన్నారు. అల్లూరి జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న కిలో వెంకట రమేష్ నాయుడు అన్ని మండలాలలోనూ విస్తృతంగా గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ కార్యకర్తలతోనూ తెలుగుదేశం పార్టీ నాయకులతోనూ విస్తృతంగా పార్టీ సభ్యత్వాలను చేర్పించే కార్యక్రమంలో పాల్గొంటున్నారు.పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఎక్కువ స్థాయిలో గ్రామ గ్రామాన ఉన్న వారికి సమాచారం తెలియకపోవడంతో పార్టీ సభ్యత్వం తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీ కల్పించే ఇన్సూరెన్స్ సభ్యత్వాన్ని కూడా పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,ఇంకా ఎవరైనా పార్టీ సభ్యులు సభ్యత్వం తీసుకోకపోతే త్వరతగతిన సభ్యత్వం తీసుకునే విధంగా ముందుకు రావాలని ఆయన కోరారు. పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నామని అలాగే అన్ని మండలాలను విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యకర్తలను నాయకులను సమీకరించి సభ్యత్వ నమోదు వేగవంతంగా చేయాలని చెప్పడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కిలో వెంకట రమేష్ నాయుడు తెలిపారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన కలిగే లాభాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివాసరావు,మొట్టడం రామకృష్ణ,పనసల రాంబాబు ఆయన వెంట పాల్గొన్నారు.

# మృత్యుభావిని తలపిస్తున్న గెడ్డ, రహదారి






**చుట్టం చూపుగా వచ్చి వెళ్లిన విశాఖ పోర్టు, జీ.వీ.ఎం.సీ అధికారులు**

**మారుతి జంక్షన్ నుంచి ములగాడ, ఎదురువా నిపాలెం గ్రామాల రహదారి ప్రధాన రహదారిగా**

**వాహనదారులు గ్రామాల ప్రజలు, భయంతో ప్రయాణం.**

**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 22 :**జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 58 వ వార్డు పారిశ్రామిక ప్రాంతం సింధియా



మీదుగా కాంప్లెక్స్ వెళ్లే రహదారి డాక్ యార్డ్ బ్రిడ్జ్ మర మ్మత్తులు కారణంగా కొన్ని నెలల క్రితం నుంచి రహదారి మూసి వేయబడ్డది, ప్రత్యామ్నాయం గా మారుతి జంక్షన్, ములగాడ గ్రామం రహదా రి మీదుగా పారిశ్రామిక ప్రాంతంలోకి వాహనదా రులు ప్రయాణిస్తున్నారు, మారుతి జంక్షన్ నుం చి ములగాడ గ్రామం దాటే వరకు రహదారి గుం తలకు లోన్ అయింది, ములగాడ గ్రామము లోకి ప్రవేశించే రహదారి లో హిమాచల్ నగర్, గాజువాక డిపో,ఎదురువానిపాలెం,మురుకు నీరు, ప్రవహించే డ్రైనేజ్ వాహనదారులకు గెడ్డ మృత్యు బావిగా ఉంది. డ్రైనేజీకి ఇరువైపులా గోడలు, వెలుగు లేక,వాహనదారులు రాత్రి సమయంలో డ్రైనేజీలో కి వాహనదారులు పడిపోతున్నారు, పగటి సమయంలో అయినా ఆదమరిస్తే తిన్నగా యములోకానికి అన్నట్టు డ్రైనేజీ తలపిస్తుంది, దీనికి తోడు రహదారికి ఇరువైపులా పరిశ్రమల పెద్ద వాహనాలు అస్తవ్య స్తం గా పార్కింగ్ చేస్తున్నారు, వాహనదారులు ఎన్నోసార్లు చీకట్లో వాహనాలు సరిగా కనబడక గుద్దుకొని గాయాలు పాలైనారు,ఈ రహదారి జీ.వీ.ఎం.సీ పరిధిలోకి రాదని విశాఖ పోర్ట్ పరిధిలోకి వస్తదని, పిల్లి మీద ఎలక ఎలక మీద పిల్లి కబుర్లు చెప్తున్నారు,గత కొన్ని నెల క్రితం విశాఖ పోర్ట్ జీ.వీ.ఎం.సీ అధికారులు, సందర్శిం చి త్వరలో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు,ఇప్పటివరకు ఎటువంటి కార్యచరణ లేదు, జీ.వీ.ఎం.సీ అధికారులను సంప్రదించగా విశాఖ పోర్టు నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తే, తర్వాత ఎస్టిమేషన్ వేసి పనులు చేస్తామని అధికారులు చెప్తున్నారు, ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు ఎవరికైనా జరగకూడది జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని వాహనదారులు,ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు,

ములగాడ, ఎదురు వానీపాలెం,గ్రామం రహదా రి మీదుగా భారీ వాహనాలు వెళ్తున్నాయి, గ్రామంలో బడి వాహనాలు ప్రయాణించడం వల్ల చిన్న పిల్లలు వృద్దులు గ్రామం రోడ్డు దాటడానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు, కొన్ని సందర్భాల్లో వాహనదారులు, గ్రామస్తులు ఢీకొ ని మరి వెళ్లడం జరుగుతుంది, ఈ రహదారి గుండా వాహనాలు అధికంగా ప్రయాణించడం వల్ల గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు, కొన్ని సంవత్సరాల క్రితం జీవీఎంసీ అధికారులు గ్రామం చివరిలో భారీ వాహనాల బారికెట్లు నిర్మించారు, అవి తుప్పుపట్టిపోయిన తర్వాత, గ్రామ సంఘం తిరిగి బారికేడ్ వేయిం చడం జరిగింది, బారికేడ్ ఉన్నంతకాలం భారీ వాహనాలు ప్రవేశించేవి కాదు,ప్రస్తుతం బారికేడ్ కూడా లేదు, చిన్నపిల్లలు అకస్మాత్తుగా రోడ్డు మీదకు పరిగెత్తుకుంటూ వస్తున్నారు,పాఠశాల కు వెళ్లే విద్యార్థులు,వయోవృద్ధులు గ్రామంలో రోడ్డు దాడ్డానికి చాలా ఇబ్బందులు పడుతున్నా రు, అనేక మంది ప్రముఖులు, ఎమ్మెల్యేలు,ఎం పీ.లు, ప్రభుత్వ అధికార వాహనాలు, పారిశ్రామి క ప్రాంతం,గాజువాకలోకిఈ రహదారినే ఉప యోగిస్తున్నారు,
విశాఖ పోర్టు యాజమాన్యం, జీ. వీ.ఎం సీ.అధి కారులు తో ఎమ్మెల్యే గణబాబు చర్చలు జరిపి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ప్రజలు,కోరుకుంటున్నారు.



# 13 వ వార్డులో ఫ్రైడే డ్రైడే






- **వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి**
- **దోమతెరలు ఉపయోగించండి**
- **సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధిద్దాం**
- **జోన్ 2 మలేరియా అధికారి మంగరాజు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 22:**విశాఖ తూర్పు నియోజకవర్గం జోన్ 2.13 వ వార్డ్ శ్రీకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని జీవీఎంసీ కమిషనర్ మరియు జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ సివిఓ డాక్టర్ కె కిషోర్ పర్యవేక్షణలో మలేరియా అధికారి మంగరాజు.సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో డ్రై డే ప్రోగ్రాం ని నిర్వహించారు. కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులను ఉద్దేశించి మలేరియా అధికారి మంగరాజు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృత్తి చెందకుండా నీ నిలువలు లేకుండా చూడాలని, వీలు ఉన్నంతవరకు దోమతెరలు ఉపయోగించాలని గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు జ్వరాల బారిన పడినప్పుడు అధికారులకు తెలియజేసి తగిన చికిత్స తీసుకోవాలని విద్యార్థులలో ఎవరికైనా జ్వరం వచ్చినప్పుడు తక్షణం అధికారులు తెలపాలన్నారు. ఉదయం సాయంత్రం సమయాలలో దోమల బారిన పడకుండా జాగ్రత్త పాటించాలని. మలేరియా సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారని అవసరమైనప్పుడు వారి సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్లాస్టిక్కు నిర్మూలిద్దాం పరిసరాల్లో శుభ్రంగా ఉంచుదాం డ్రైడేని పాటిద్దాం అంటూ విద్యార్థులతో కలిసి నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ సూపర్వైజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరకట్నం వేధింపులు పై భర్త పై కేసు

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 23:** అదనపు వరకట్నం తీసుకురమ్మని వేధింపులు గురి చేస్తున్న అత్తమామలు భర్త పై కేసు నమోదు చేసిన సంఘటన ర్యాలి గ్రామంలో చోటు చేసుకుంది. మండలం లో ర్యాలి గ్రామానికి చెందిన వార్త దీవెనకుమారి సంవత్సరం క్రితం ముక్కల గ్రామాల చెందిన వార్త నరేంద్ర తో వివాహమైంది. మూడు లక్షల రూపాయలు కట్నంగా ఇచ్చారు. కొన్ని రోజులుగా అదనపు కట్నం తీసుకురమ్మని అత్తమామలతో పాటు భర్త వేధించడంతో వేధింపులకు తట్టుకోలేక శుక్రవారం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా స్టేషన్ ఎస్ఐ ఎస్. రాము కేసు నమోదు చేసి దర్యాప్ ప్రారంభించినట్లు తెలిపారు.

# దుర్గాడ హైస్కూల్ స్తలం ఆక్రమణ పై పిర్యాదు



**గొల్లప్రోలు నవంబర్ 22 పెన్ పవర్:** గొల్లప్రోలు మండల పరిధిలోని దుర్గాడ హైస్కూల్ స్తలం ఆక్రమణ పై జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ పిర్యాదు చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి రోజూ అమలు పరుస్తున్న జనవాణి లో భాగంగా మంగళ- గిరి జనసేన పార్టీ కార్యాలయంలో స్తల వివాదం పై పిర్యాదు చేశారు.జనవాణి లో ఉన్న కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ళ ఉదయ శ్రీనివాస్ కు స్తలం ఆక్రమణ వివాదం పై జ్యోతుల శ్రీనివాస్ వివరాలు అందించారు.ఈ స్తలం విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తెలియ జేస్తానని పార్లమెంటు సభ్యులు తంగేళ్ళ ఉదయ శ్రీనివాస్ జ్యోతుల కు హామీ ఇచ్చారు.అలాగే స్తలం విషయం తక్షణం పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో శెట్టి బలిజ సామాజిక వర్గానికి పెద్ద పీట

శెట్టిబలిజ సంక్షేమ సంఘం సిటీ అధ్యక్షుడు చొల్లంగి వీరబాబు



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 22 :**కూటమి ప్రభుత్వం శెట్టిబలిజ సామాజిక వర్గానికి అభివృద్ధి సంక్షేమంలో పెద్దపీట వేస్తుందని శెట్టిబలిజ సంక్షేమ సంఘం సిటీ అధ్యక్షుడు చొల్లంగి వీరబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడిన వమ్మి బాలాజీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శెట్టిబలిజ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కారులో విజయవాడ బయలుదేరారు. నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, బీసీలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ప్రత్యేక స్థానం కల్పిస్తుందన్నారు.పార్టీలో కష్టపడిన వారిని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు గుర్తించి శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా వమ్మి బాలాజీని నియమించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని అన్నారు అంతేకాక కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను కేటాయించడం ఎంతో హర్షించదగ్గ విషయమని రానున్న రోజుల్లో శెట్టి బలిజి కార్పొరేషన్ లో ఉన్న మరెన్నో పదవులను కేటాయిస్తారని కోరుకుంటున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు ,తుమ్మల రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 24న కాపు వన సమారాధన జయప్రదం చేయాలి



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 22 :** 24వ తేదీ ఆదివారం జరగబోయే కాపు కార్తీక వన భోజన మహెూత్సవానికి కాపు లందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం, కాపునాడు కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి ఏసుదాసు, చిట్నీడి శ్రీనివాసు పిలుపునిచ్చారు.కాకినాడ ఎన్ఎఫ్సిల్ రోడ్డులో గల శుభం కాపు కళ్యాణ మండపం ఆవరణంలో జరగబోయే ఈ కార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ నుంచి పలువురు కాపు ప్రముఖుల హాజరవుతున్నారని వివరించారు. ప్రస్తుతం కాపు కులానికి చెందిన ప్రజా ప్రతినిధులుగా పనిచేస్తున్న 22 మంది శాసనసభ్యులు, ముగ్గురు పార్లమెంట్ సభ్యులు, ఏడుగురు ఎమ్మెల్సీలు, మొత్తం 35 మందిని సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఐదుగురు మంత్రులతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్తీక వనసమారాదనకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే వీరందరినీ ఆహ్వానించినట్లు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.సుమారు 30 నుంచి 40 వేల కాపు కులస్తులు కార్తీక మాస వనభోజనానికి వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. వీరితోపాటు గతంలో పనిచేసిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు తోపా వైద్యులు,న్యాయవాదులు,ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు హాజరవుతారని 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జేఎన్టీయూకేలో ఫార్మా సైన్స్ ఆధ్వర్యంలో కార్యశాల





**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 22 :**జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ (ఐఎస్టి)లోని స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, టెక్నాలజీస్, విజయవాడలోని లైలా న్యూట్రాస్యూటికల్స్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో సెనేట్ హాలు నందు "ఇన్నోవేషన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ" అను అంశంపై ఫార్మశీ ప్రొఫెషనల్స్, విద్యార్థులకు వర్క్షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, లైలా న్యూట్రాస్యూటికల్స్ ఆర్ అండ్ డి జిఎం డా.ఏ. వి. కృష్ణరాజు, ఫార్ములేషన్ డివిజన్ జనరల్ మేనేజర్ డా.జి. కిశోర్ బాబులు విచ్చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, టెక్నాలజీస్ స్పెషల్ ఆఫీసర్ డా.కె.పద్మప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫార్మశీ కోర్సుల విభాగాధిపతి డా.బి. భవానీ కన్వీనర్గా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ మాట్లాడుతూ ఫార్మశీ విద్యార్థులకు 63వ జాతీయ ఫార్మశీ వారోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్న ఆలోచనలతో సమాజానికి శ్రేయస్కరమైన ఔషదాలను రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. జ్ఞానం అనేది భవిష్యత్తు కరెన్సీ వంటిదని, భారతదేశం భవిష్యత్తు విద్యా కేంద్రంగా అవతరించనుందని, అందుకే ప్రపంచం అంతటా భారతదేశ విద్యార్థుల వైపు చూస్తోందన్నారు.విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంటూ మంచి పరిశోధనలు చేపట్టాలంటే దురలవాట్లకు దూరంగా ఉంటూ రోజూ సూర్యకాంతిని పొందాలని, పుస్తక పఠనం చేయాలని, ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల (స్మోకింగ్, ఆల్కహాల్, డ్రగ్స్)కు దూరంగా ఉండటంతో పాటు భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు అత్యుత్తమ ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో తమ ఆలోచనలను పరిశోధనలుగా మలచి ఉత్తమ ఔషధాల రూపకల్పనకై కృష చేయాలన్నారు. ప్రపంచం అంతటా ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో ఫార్మసిస్ట యొక్క పాత్ర కీలకమని, ప్రజలు తమకు కావాల్సిన ఔషధాలలో ఉత్తమమైన వాటిని పొందేందుకు వీరు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఫార్మాసిస్టకు ఏ రంగంలో లేని డిమాండ్ ఉందని, అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు.

లైలా న్యూట్రాస్యూటికల్స్ ఆర్,డి జిఎం డా.ఏ.వి. కృష్ణరాజు మాట్లాడుతూ డ్రగ్ డిస్కవరీ అనేది కొత్త ఔషధాల అభివృద్ధితో కూడిన సంక్లిష్టమైన ప్రక్రియ అన్నారు. వ్యాధుల యొక్క జీవ విధానాలను అర్థం చేసుకోవడంతో పాటు ఔషధ లక్ష్యాలను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తుపై చక్కటి ప్రణాళికతో ముందుకు సాగేందుకు ఫార్మశీ రంగంలోని అన్ని సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. మనం నైతిక విలువలతో పనిచేసినపుడు జీవితంలో విజయం సాధిస్తామన్నారు.డా.జి.కిశోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులుగా మీకోసం మీరు నిలబడేందుకు ప్రయత్నించినపుడు సరైన నిర్ణయాలు తీసుకున్నపుడు కెరీర్ లో విజయవంతం అవుతామన్నారు.ఫార్మశీ అనేది ఒక గొప్ప వృత్తి అని,వృత్తిపరంగా మొదటిరోజులలో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు.

అనంతరం స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, టెక్నాలజీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు చేతుల మీదుగా మెమెంటోలను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో ఐఐఐపి,టి డైరెక్టర్ ప్రొ.బి.టి. కృష్ణ, రీసోర్సుపర్సన్లు కె. కృష్ణచైతన్య, డా.కె.శ్రీనాథ్, వి.గాయత్రి, ఫార్మశీ విభాగం అధ్యాపకులు, సిబ్బంది, జెఎన్టిటియుకె, అనుబంధ కళాశాలల ఫార్మశీ, ఎం.ఫార్మశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవుల మధ్య సత్సంబంధాలు వనమహెూత్సవాలతో మెరుగుపడతాయి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 22:** మానవుల మధ్య సత్సంబంధాలు వనమహెూత్సవాలతో మెరుగుపడతాయని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు అన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో తిరిగటి రామారావు పొలంలో శుక్రవారం నిర్వహించిన వనభోజనాలలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సభ్యు లు, వారి స్నేహితులు సకుటుంబ పరివారంతో పాల్గొన్నారు .తొలుత ఉదయం అల్పాహార విందు అనంతరం అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణంలో మహిళలు పలు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి ఆటపాటలతో ఆనంద ఉత్సాహాలతో గడిపారు. మధ్యాహ్నం వనమారాధనలో పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ నిత్యం కుటుంబ వ్యవహారాలతో బిజీ గా ఉండే వారికి వనమహెూత్సవ కార్యక్రమం ఆటవిడుపుగా ఉంటుందన్నారు. పలువురు సభ్యులు, మహిళలు మాట్లాడుతూ దైనందిన జీవితంలో నిత్యం బిజీగా ఉండే తమకు ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం నాయకులు గోళ్ళ నాగేశ్వరరావు, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, కరోతు సత్యనారాయణ, జోగా నిత్యానందం, వేల్పుల సూరిబాబు, రౌతు సహదేవుడు, చందువోలు రాజా, కోరాడ నారాయణరావు, సిరిపురపు రాజేష్, పెచ్చేటి కృష్ణ, తాళ్లూరి గొల్లాజిరావు, కోట శ్రీనివాస చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు శిడగం మాధవ, కోరాడ శ్రీనివాసరావు, స్వర్ణ పూడి శ్రీనివాసరావు, ఎండి అధికార్, శిడగం శ్రీనివాసరావు, గొల్లపల్లి శ్రీనివాసరావు తదితర సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో వృద్ధుడిపై వ్యక్తి దాడి



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 22:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో శుక్రవారం మడికి అప్పారావు అనే వృద్ధిడి పై పలివెల వెంకటేష్ అను ఆసామి దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గొల్లపాలెం గ్రామానికి చెందిన మడికి అప్పారావు మార్కెట్ సెంటర్లోని ఓ పులావ్ సెంటర్లో పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన పలివెల వెంకటేష్ ఫలావు సెంటర్ వద్ద కు వెళ్లి అప్పారావుతో గొడవకు దిగినట్లు పోలీసులు తెలిపారు.ఇద్దరిమధ్య గొడవ పెద్దది కావడంతో పులావ్ సెంటర్లో కూరగాయలు తరిగే కత్తితో వెంకటేష్ అప్పారావు పై దాడి చేయడంతో అప్పారావు కి తీవ్ర గాయాలయ్యాయి.దీంతో మడికి అప్పారావు కి కత్తినాట్లు పడ్డాయి.ఈ ఘటన చూసిన స్థానికులు తీవ్ర గాయాలైన అప్పారావును కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో కి తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. జరిగిన ఘటన పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపాలెం ఎస్ఐ ఎం మోహన్ కుమార్ తెలిపారు.

# మహిళా సంరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు





● రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 22**

రాష్ట్రంలోమహిళలపై జరుగుతున్న దాడి ను ఎలా ఎదురుకోవాలి దాడి నుండి ఎలా రక్షించుకోవాలన్నది దానిపై రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్. విద్యాసాగర్ విద్యార్థులకు అవగాహనసదస్సు నిర్వహించారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మహిళా సంరక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న దాడులను వివరిస్తూ దాడి నుండి ఎలా ఎదుర్కోవాలి, రక్షించుకోవాలి అనే విషయంపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. పాఠశాలలో మీ ఇంటి పరిసర ప్రాంతాలలో మిమ్మల్ని ఇబ్బంది పెట్టే విషయాని మీ తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులకు తెలియజేయాలని, లేనిపక్షంలో గ్రామంలో ఉన్న మహిళ పోలీసు సమాచారం అందించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము, మహిళా పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలి





**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 22:**తాళ్లపూడి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీఎం ఎన్.మంగాయమ్మ పర్యవేక్షణలో డ్వాక్రా మహిళలచే స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు నమోదుపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించడమైనది. ఓటు యొక్క విలువను తెలియజేస్తూ ప్రజాస్వామ్యంలో నాయకులను ఎన్నుకునే విధానంలో ఓటు అనేది చాలా విలువైనదని ర్యాలీ ద్వారా వేగేశ్వరపురం గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ శ్రీనిబాబు, వేగేశ్వరపురం సచివాలయ సెక్రటరీ నాగాంజనేయులు, సీసీలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం





**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 22:**జోన్ -2 జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ ఆశా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఫ్రై డే డ్రైడే కార్యక్రమము మరియు కీటకజనిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలను తనిఖీ చేయడానికి ఎంట మాలజీ టీం తో సందర్శించారు. పి.హెచ్.సి దస్త్రాలను,చినకొండేపూడి, సీతా నగరం గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటిలోపల నీటి కుండీలు, ఫ్రిజ్ లు,కూలర్లలోనూ ఇంటి బయట పూల కుండీలలోను,కొబ్బరి డొక్కలు లోను, ఖాళీ డబ్బలలోనూ మరియు డ్రైన్ల లోను నీరు నిల్వ ఉండకుండా చూడాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనీ తద్వారా డెంగ్యూ,మలేరియా, చికున్ గున్య ,ఫైలేరియా వంటి వ్యాధులు రాకుండచెయ్యవచ్చని తెలిపారు , ఈ కార్యక్రమంలో పిహెచ్ సి.వైద్యులు డాక్టర్ ఏవీకె చైతన్య , డా. ఎన్. రాజు, రాజమండ్రి సబ్ యూనిట్ అధికారి పి. శ్రీహరి, ఎంపీ. హెచ్.ఈ.ఓ లు హరిప్రకాష్, వై.యస్.రాయుడు, పిహెచ్ ఎన్ ఆదిలక్ష్మి , సూపర్వైజర్ సుధాకర్,%+%. దైవకృప పాల్గొన్నారు..

## వాడపల్లి చందన వెంకన్నకు విరాళం







● వెంకన్న అష్టోత్తర పూజ, నిత్య కళ్యాణం మహోత్సవంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 22:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న కలియుగ పుణ్యక్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.శుక్రవారం ఆలయ సన్నిధిలో స్వామివారి మేలుకొలుపు సేవ ఐశ్వర్య లక్ష్మి హోమం, అలంకారం ఉత్సవం అత్యంత అద్భుతంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో స్వామివారి అష్టోత్తర పూజ, నిత్య కళ్యాణం లో భక్తులు పాల్గొన్నారు. విజయవాడ పట్నానికి చెందిన నల్ల కోటేశ్వరరావు సూర్యవతి దంపతులు ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మించే అన్న ప్రసాద భవన నిర్మాణానికి 50,116రూ, విరాళంగా అందజేశారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్ చక్రధర్ రావుస్వామివారి చిత్రపటం అందజేశారు.

## అడ్డతీగల తాసిల్దారుగా సూర్యారావు





**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 22:** మండల నూతన తాసిల్దారుగా కొమరం. సూర్యారావు బాధ్యతలు చేపట్టారు ఈయన కె. గంగవరం నుండి సాధారణ బదిలీపై అడ్డతీగల వచ్చారు తాసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటానని తన అవసరాల నిమిత్తం వచ్చినటువంటి ప్రజలు ఆయనను నిరభ్యంతరంగా తన దగ్గరకు రావచ్చని తాసిల్దార్ తెలిపారు. అనంతరం జిల్లా వాల్మీకి సంఘం నాయకులు తాసిల్దార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు గొర్లె. నారాయణరావు మండల నాయకులు బండ్ల. ప్రభాకర్ రావు. నడిగట్ల. రమేష్. అక్కపల్లి. పండు. మిర్తివాడ .రామకృష్ణ. రాజబాబు పాల్గొన్నారు.

## ప్రజలు సకల ఐశ్వర్యాలు కలిగి ఉండాలి





● స్వామి వారిని ప్రార్థించిన సేవా సభ్యులు

**గొల్లప్రోలు నవంబర్ 22 పెన్ పవర్ :**

గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం... ప్రసిద్ధిగాంచిన శివాలయంలో కార్తీకమాసం శుక్రవారం సందర్భంగా వరి కంకుల ధాన్యము తో రామలింగేశ్వర స్వామి వారిని, అమ్మవారిని...ధాన్యలక్ష్మి గౌరీ ఈశ్వర్ గా అలంకరణ చేశారు.. సౌభాగ్య స్త్రీలచే లలితా సహస్రనామ కుంకుమార్చన నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు... ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు దత్తు సోదరులు సేవా సభ్యులు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ధాన్యానికి లోటు లేకుండా ఉండాలని వ్యవసాయాలు బాగుండాలని ఈ కార్యక్రమం చేసినట్లు తెలియజేశారు.

## మామిడి రాజును పరామర్శించిన టిడిపి నాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.22:** మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు మామిడి రాజు గత పదిహేను రోజుల క్రితం అనారోగ్యంతో ఉండడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం ప్రైవేటు వైద్య శాలకు తీసుకు పోవడం జరిగింది.వైద్య శాల డాక్టర్లు మామిడి రాజుకు మెరుగైన వైద్యం అందించారు.మామిడి రాజు కుటుంబ సభ్యులు తిరిగి వారి గ్రామానికి సురక్షితంగా చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న మండల టి.డి.పి నాయకులు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు,మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ , నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,ఐటిడీపీ కన్వీనర్ ముత్యాల సిద్దు,విష్ణు, శుక్రవారం టి.డి.పి పార్టీ నాయకులు మామిడి రాజును పరామర్శించి,ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.టి.డి.పి పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని,భరోసా ఇచ్చారు.

## ప్రతీ పౌరుడు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి




**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 22:**అది ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కు అని ఎపిమ్. జిలానీ తెలియజేశారు. అందరికీ ఓటు యొక్క విలువను తెలియజేస్తూ ప్రజాస్వామ్యంలో నాయకులను ఎన్నుకునే విధానంలో ఓటు అనేది చాలా విలువైనది అని సీతానగరం మండలంలో ర్యాలీ ద్వారా మండల ప్రధాన వీధుల్లో తిరుగుతూ అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటును నమోదు చేయించాలని తెలిపారు,

ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ జిలానీ, సమాఖ్య అధ్యక్షురాలు, వివో ఏలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 23:** లొల్ల గ్రామ శివారులోపేకాట ఆడుతున్నారని ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ కు సమాచారం రావడంతో స్టేషన్ ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 12,100 రూ స్వాధీన పరుచుకుని కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కూనవరం,పెన్ పవర్, నవంబర్ 22.**కూనవరం మండలం చూచిరేవుల గూడెం గ్రామంలో తెల్లం ముత్తయ్య ఇల్లు బుధవారం అర్ధరాత్రి సమయంలో అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయి కట్టు బట్టలతో బయటపడ్డారు. బాధిత కుటుంబానికి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు కూనవరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి శుక్రవారం నాడు11 వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గడేసుల ప్రేమ్ చందు, సీనియర్ నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు,పారి సోమయ్య,ఎడ్ల రాంబాబు, నాగరాజు,వెంకటేశ్వర్లు,కారం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి-తాహసిల్దార్ శ్రీనివాసరావు




**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 22:**18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని గంగవరం తాహసిల్దార్ సిహెచ్. శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఆయన అన్నారు. ప్రతి ఎన్నికలోను ఓటరుగా నమోదు చేసుకున్న వాళ్లు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు తదితర అంశాలపై బోర్డుపై రాసి విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, కళాశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

# కోట్లాది భక్తులకు ఆధ్యాత్మిక గురువు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా

## -నేడు బాబా జయంతి

కోట్లాది భక్తులకు ఆయన ఆధ్యాత్మిక గురువు.ఆయన కులాలకు, మతాలకు అతీతంగా నిలిచారు. ఆయన భక్తులలో హిందువులతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు కూడా చాలామంది ఉన్నారు. సత్యసాయి బాబా వారు సత్యనారాయణ రాజుగా 1926 నవంబరు 23న పెద్ద వెంకప్ప రాజు, ఈశ్వరమ్మ దంపతులకి, ఓ నిరుపేద వ్యవసాయ భట్టు రాజుల కుటుంబంలో అనంతపురం జిల్లా లోని, పుట్టపర్తి అనే కుగ్రామంలో జన్మించాడు. బాబాకు నలుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. బాబా చిన్న వయసులోనే చాలా అద్భుతాలు చేశాడని చెబుతారు. చిన్న వయసులోనే బాబా అపర మేధావి, సేవాభావం గల వ్యక్తిగా ముద్ర పడ్డారు. అపర మేధావి అయిన బాబాకు నాట్యంలో, సంగీతంలో, రచనలలో మంచి పట్టు ఉంది. బాబా స్వయంగా పాటలు, పద్యాలు రాసి భక్తులను వినిపించాడు.1940వ సంవత్సరం మార్చి 8వ తేదిన తన సోదరుడు శేషమ రాజుతో కలిసి ఉరవకొండలో ఉన్న సమయంలో బాబాను ఓ తేలు కుట్టిందంట. ఆ సమయంలో బాబా తన స్పృహను కోల్పోయారంట. తేలు కుట్టిన కొద్ది రోజులకు బాబా బిహేవియర్‌లో మార్పు వచ్చింది. తనకు తాను నవ్వుకోవడం, ఏడ్వటం, అప్పటికప్పుడే నిశ్శబ్దంగా మారి పోవడం చేసేవారు. ఆ సమయంలో ఇతను తనకు ఇంతకుముందు ఏ మాత్రం పరిజ్ఞానం లేని సంస్కృతంలో పాటలు పాడేవారు. బాబా పరిస్థితి చూసి వైద్యులు హిస్టేరియా అని నమ్మేవారు. దీంతో చేసేది లేక బాబా తల్లిదండ్రులు బాబాను పుట్టపర్తికి తీసుకు వచ్చారు. వారు బాబాను అనేకమంది వైద్యుల వద్దకు, ఆధ్యాత్మిక గురువుల వద్దకు తీసుకు వెళ్లారు.మే 23 1940లో బాబా చేసిన ఓ చర్య వల్ల బాబా తండ్రి బాబాను ఓ అద్వితీయ మహోన్నతుడుగా భావించాడు. బాబా తండ్రి ఓ కర్ర తీసుకొని నీవెవరు అని అడిగాడు. అప్పుడు బాబా తాను షిరిడీ సాయిబాబా ప్రతిరూపాన్ని అని చెప్పాడు. ఆ తర్వాత బాబా తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పారు. తాను షిర్డీ సాయికి ప్రతిరూపం అని చెప్పడం, తనకు ఎవరితోనూ సంబంధాలు లేవని చెప్పడంతో ఆయనకు భక్తులు తయారవడం ప్రారంభం అయింది.



పద్నాలుగేళ్లకే బాబా ఆధ్యాత్మిక మార్గం పట్టారు. ఆ తర్వాత సత్యసాయి మద్రాసుకు, దక్షిణ భారతంలో పర్యటనలు ప్రారంభించారు. దీంతో తొందరగానే ఆయనకు భారీ సంఖ్యలో భక్తులు తయారయ్యారు. 1944వ సంవత్సరంలో భక్తులు బాబా స్వగ్రామం పుట్టపర్తిలో ఓ మందిరాన్ని నిర్మించారు. ఆ తర్వాత 1948లో ప్రారంభం అయిన ప్రశాంతి నిలయం 1950కి పూర్తయింది. 1957వ సంవత్సర కాలంలో బాబా ఉత్తర భారత దేశ దేవాలయాల సందర్శనకు వెళ్లారు. 1954లోనే బాబా చిన్న పాటి గ్రీన్ హాస్పిటల్‌ను పుట్టపర్తిలో నిర్మించారు. 1963లో బాబాకు నాలుగుసార్లు గుండెనొప్పి వచ్చింది. ఆ సమయంలో బాబా తాను మరణించాక కర్ణాటకలో ప్రేమసాయి అవతారం ఎత్తుతానని చెప్పారు.ఆ తర్వాత 1968 జూన్ 29న బాబా మొదటిసారి విదేశాలకు వెళ్లారు. ఉగండా, నైరోబీ తదితర దేశాలకు వెళ్లారు. ఆయా దేశాలకు వెళ్లిన బాబా తాను ఏ మతపరంగా రాలేదని ప్రేమను పంచడానికే వచ్చానని చెప్పారు. తనవైపు ఎవరినీ తిప్పుకోవడానికి, ప్రలోభ పెట్టడానికి రాలేదని, కేవలం ప్రేమ పంచి, ఎవరిపై వారికి నమ్మకం కలిగించడానికే వచ్చానని ఆయా దేశాలలో చెప్పేవారు.మన రాష్ట్రం రాజధానిలో ప్రసిద్ధి పొందిన శివం మందిరాన్ని 1973లో ఎస్టాబ్లిష్ చేశారు. అలాగే 1981 జనవరి 19న చెన్నైలో సుందరం మందిరాన్ని ప్రారంభించారు. 1995లో రాయలసీమ ప్రాంతంలో బాబా నీటి ప్రాజెక్టు పనులు చేపట్టారు. 2001లో పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించారు. బాబా 2005వ సంవత్సరం నుండి వీల్ చైర్‌కే పరిమితం అయ్యారు. తాను దేహం కలవాడిని కాదని, దేహిని అని చెప్పారు. తాను నిర్యాణం చెందినప్పటికీ మళ్లీ పుడతానని పలు సందర్భాలలో చెప్పారు. అయితే భక్తుల ప్రార్థనలే తనకు ప్రాణం అని కూడా చెప్పారు. ప్రతి దేహం గిట్టక తప్పదని చెప్పారు.బాబా తన భజనల సీడీలను చాలా విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తులను, వేల సేవాకేంద్రాలు, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబ తాను స్థాపించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లోనే గత నెల 28న మంచాన పడ్డారు. 28 రోజుల అనంతరం బాబా ఆదివారం ఏప్రిల్ 24న ఉదయం 7.40 నిమిషాలకు నిర్యాణం చెంది బాబా భక్తులలో విషాదం నింపారు.

# బెగ్గర్ మాఫియా....

**కర్నూలు, నవంబర్ 22, పెన్ పవర్:** చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి వారితో బిచ్చమెత్తించి ఆ డబ్బులు తాము వాడుకునే రాక్షసుల గురించి సినిమాల్లోనే చూసి ఉంటాం. కానీ నిజంగానే అలాంటి మాఫియా ఉంది. ఏపీలో ఇలాంటి మాఫియాను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అధికారులు రంగంలోకి దిగారు. చిన్న పిల్లవాడు ఒంటి నిండా రంగు పూసుకుని గాంధీ అవతారంలో రోడ్డుపై కునికి పాట్లు పడుతున్న వీడియోను ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ వీడియో చూసి నారా లోకేష్ చలించిపోయారు. వెంటనే ఎవరో ఏంటో తెలుసుకోవాలని.. ఎందుకు అలా భిక్షాటన చేయాల్సి వస్తుందో గుర్తించాలని ఆదేశించారు. కర్నూలులో ఆ పిల్లవాడి కోసం వెదుకుతున్న పోలీసులకు అలాంటి వారు చాలా చోట్ల కనిపించారు. శరీరానికి రంగు పూసుకుని భిక్షాటన చేస్తున్న మరి కొందరు చిన్నారులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని, వివరాలు సేకరించారు. అంతా వ్యవస్థీకృతంగా జరుగుతున్న మాఫియాగా గుర్తించారు. ఆ పిల్లల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించారు. అయితే ఈ బిచ్చగాళ్ల మాఫియా వెనుక ఉన్నది ఎవరో బయటకు లాగేందుకు ఆపరేషన్ ప్రారంభించారు.నిజానికి ఒక్క కర్నూలులోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి బిచ్చగాళ్ల మాఫియాలు ఉంటాయి. అన్ని రకాల వయసుల వాళ్లు ఇందులో ఉంటారు. చంటి బిడ్డలను వేసుకుని కొంత మంది మహిళలు రోడ్డు మీదకు వస్తారు. నిండు గర్భిణి వేషంతో మరికొంత మంది వస్తారు. రూపాయి చేయని పెన్నును పది రూపాయలు పెట్టి కొనాలని దీనంగా అడిగేవారూ ఉంటారు. ఇదంతా ఓ బెగ్గింగ్ మాఫియా అని చాలా మందికి తెలుసు. అయినా కొంత మంది డబ్బులు ఇస్తూంటారు. పోలీసులు పట్టించుకోరు. ఈ మాఫియాను నడిపే వ్యక్తులు లక్షలు వెనకేసుకుంటూ ఉంటారు. పిల్లల్ని పావులుగా పెట్టుకుంటూ ఉంటారు. బెగ్గర్లు లక్షాధికారులుగా ఉన్నారని అనేక చోట్ల నుంచి వార్తలు వస్తున్నాయి. ముంబైలో ఒక్కో బెగ్గర్ లక్షలు సంపాదిస్తారు. లక్నోలో బెగ్గర్లకు ఐ ఫోన్లు కూడ ఆంటాయి. అక్కడ ఓ మాఫియాలాగా వ్యవస్థీకృతంగా ఉందో లేదో ఏపీలో మాత్రం పిల్లల జీవితాలను నాశనం చేస్తూ.. ఏమీ తెలియని వయసులో కూడా వారి ఒంటికి రంగులేసి భిక్షాటనకు పంపుతున్నారు. ఈ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసే అవకాశాలు ఉన్నాయి.

# లీడర్ల లెటర్ల కోసం తిరిగేపని లేకుండా శ్రీవారి వీఐపీ దర్శనం



**తిరుమల, నవంబర్ 22, పెన్ పవర్:** : తిరుమల శ్రీవారి దర్శనం ప్రతి ఒక్క హిందువుకు ఎంతో ముఖ్యం. పుట్టిన రోజు నాడు అయినా .. జీవితంలో ఏదైనా సాధించిన రోజు అయినా.. దూర ప్రాంతంలో ఉండి సొంత రాష్ట్రానికి వచ్చినా ముందుగా శ్రీవారి దర్శనం చేసుకోవాలని అనుకుంటారు.అందుకే తిరుమల కొండలపై ఎప్పుడూ విపరీతమైన రద్దీ ఉంటుంది. 300 దర్శనం టిక్కెట్లను మూడు నెలల ముందుగానే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వీఐపీ దర్శన టిక్కెట్లకు అయితే రాజకీయ నేతల సిఫారసు లేఖలు అవసరం. అయితే రాజకీయ నేతల సిఫారసు లేఖలు అవసరం లేకుండానే శ్రీవారి పథకం ద్వారా వీఐపీ దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఎయిర్ పోర్టునూ ఈ ఫెసిలిటీ ఉంది. రేణిగుంట విమానాశ్రయంలో దిగిన వెంటనే శ్రీవాణి టిక్కెట్లు కొనుగోలు చేసి వీఐపీ దర్శనానికి వెళ్లవచ్చు. ఇప్పటి వరకూ ఉన్న శ్రీవాణి టికెట్ల సంఖ్య పెంచుతూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. రేణిగుంట విమానాశ్రయంలో ప్రతిరోజూ జారీ చేస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల సంఖ్యను టీటీడీ 100 నుండి 200 కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో భక్తులు టికెట్లను బుక్ చేసుకోవచ్చని తెలిపింది. బోర్డింగ్ పాస్ ద్వారా తిరుపతి ఎయిర్‌పోర్ట్ కౌంటర్‌లో మాత్రమే ఈ ఆఫ్‌లైన్ టికెట్లు జారీ చేస్తారు. అలాగే తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం వెనుక వైపు ఉన్న శ్రీవాణి టికెట్ కౌంటర్ లో ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్న టికెట్ల సంఖ్యను 900 నుండి 800 కు తగ్గించారు. మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఈ టికెట్లను జారీ చేస్తారు. అంటే రోజుకు వెయ్యి మంది వరకూ వీఐపీ దర్శనం చేసుకోవచ్చు. ఈ దర్శనం టిక్కెట్ రూ. 10వేలు ఉంటుంది. ఇప్పటి వరకూ శ్రీవాణి ట్రస్ట్ కు పదివేలు విరాళం ఇచ్చే వారికి రూ. 500 కలిపి మొత్తం పదివేల ఐదు వందలకు ఈ టిక్కెట్ ఇస్తున్నారు. నిధులన్నీ శ్రీవారి ట్రస్టుకు వెళ్లేవి. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత రూల్స్ మార్చారు. తిరుమలలో కొత్త టీటీడీ బోర్డు ఏర్పడిన తర్వాత కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుటున్నారు. ఈ క్రమంలో రాజకీయ నేతల వద్దకు వెళ్లడం కన్నా ఇలా శ్రీవాణి టిక్కెట్లు కొనుగోలు చేయడం మంచిదని భావించే వారి కోసం ఈ ఏర్పాటు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వీఐపీ టిక్కెట్ల పేరుతో రాజకీయ నేతలు టిక్కెట్లు అమ్ముకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**మాస్టర్ ప్లాన్ కు అనుగణంగా లేని అభివృద్ధి**

టీటీడీ మాస్టర్ ప్లాన్ 2019లో రూపొందించినా దానికి అనుగుణంగా అభివృద్ధి పనులు, నిర్మాణాలు జరగలేదని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. చారిత్రాత్మక చరిత్ర ఉట్టిపడేలా నిర్మాణాలు జరగడం లేదని అభిప్రాయపడ్డారు. పవిత్రత అనేది లేకుండా భవన నిర్మాణాలు చేశారని, తిరుమలలో కట్టిన నిర్మాణాలు సొంత పేర్లు ఉండకూడదని స్పష్టం చేశారు.తిరుమలలో పలువురు ప్రైవేట్ వ్యక్తులకు టీటీడీ భూమి కేటాయించడం ద్వారా స్వామి వారి భక్తుల కోసం వసతి గృహాలను నిర్మించి వాటిని టీటీడీకి అప్పగించే పద్ధతి ఎప్పటి నుంచో ఉంది. ఈ క్రమంలో కొందరు టీటీడీ కేటాయించిన భూముల్లో నిర్మాణాలు చేపట్టి వాటికి సొంత పేర్లను పెట్టుకోవడాన్ని గుర్తించారు. అలాంటి నిర్మాణాలకు టీటీడీ నుండి కొన్ని పేర్లు ఇస్తామని అవే పేర్లను ఆయా గెస్ట్ హౌస్‌లకు పెట్టుకోవాలని ఈవో స్పష్టం చేశారు. తిరుమలలో కట్టే టౌన్ ప్లానింగ్ ప్రకారం నిర్మించాలని, ఎలాంటి ప్లానింగ్ లేకుండా తిరుమలలో నిర్మాణాలు కట్టేశారని, సరైన నిబంధనలు లేకుండా కట్టినవారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తిరుమలలో నూతన టౌన్ ప్లాన్ విభాగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. వచ్చే 25 సంవత్సరాలకు సంబంధించిన విజన్ డాక్యుమెంటరీ తయారు చేస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని చెప్పారు. తిరుమలలో మల్టిలెవల్, స్మార్ట్ పార్కింగ్, పుట్ పాత్ లు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. బాలాజీ బస్టాండ్‌ను వేరేచోటకు తరలించాల్సి ఉందన్నారు.

# పదేళ్లు పోయో... మరో పదేళ్లు ఆగాలా...



**విజయవాడ, నవంబర్ 22, పెన్ పవర్:** గత ఎన్నికలలో తాను పోటీచేసిన రెండు స్థానాలలోనూ ఓడిపోయారు పవన్ కళ్యాణ్. పవన్ పని అయిపోయింది. ఇక రాజకీయ అస్త్ర సన్యాసం తీసుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రతిపక్షాలు గేలిచేశాయి. అయినా అవన్నీ పట్టించుకోకుండా పవన్ కళ్యాన్ తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగారు. గత ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం బాగా కనిపించింది. అనూహ్యంగా కూటమి పక్షాలకు అఖండ విజయం అందించారు ప్రజలు. జనసేన కూడా తనకు కేటాయించిన సీట్లను నిలబెట్టుకోవడమే కాకుండా రెండు పార్లమెంట్ సీట్లు కూడా గెలిపించుకుంది. పవన్ ఏ పదవీ ఆశించకుండానే డిప్యూటీ సీఎం వంటి కీలక పదవి లభించింది. ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా జనసేన ప్రభంజనమే కనిపిస్తోంది. అయితే జనసేనానిఉండుండి ఓ బాంబు పేల్చారు. శాసనసభ సాక్షిగా మరో పదేళ్లు చంద్రబాబే సీఎం అని స్టేట్ మెంట్ ఇచ్చిపారేశారు.అభిమానులకు అదే మింగుడు పడటం లేదు.తమ అభిమాన నాయకుడిని సీఎంగా చూద్దామని పదేళ్లుగా ఎదురుచూస్తున్నారు పవర్ స్టార్ ఫ్యాన్స్ .అనుకోకుండా అనూహ్యంగా జనసేనకు వైసీపీ నుంచి వలసలు మొదలయ్యాయి.వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పవన్ కళ్యాణ్ సీఎం అని అందరూ అనుకుంటున్నారు. వయసు రీత్యా చంద్రబాబు కూడా వేరొకరికి అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి. ప్రస్తుతం సీఎం రేసులో ఉన్న లోకేష్ కన్నా పవన్ అన్ని విషయాలలోనూ ముందంజలో ఉన్నారు. ఇక కేంద్రంలో బీజేపీ మద్దతు ఎలాగూ ఉండనే ఉంది. ఇన్ని అనుకూలతలు ఉండగా పవన్ ఎందుకలా మరో పదేళ్లు చంద్రబాబే సీఎం అని ఎందుకన్నారో ఎవరికీ అర్థం కావడం లేదు.జనసేనను స్థాపించిన పదేళ్ల తర్వాత అధికార పగ్గాలు చేపట్టారు జనసేనాని. నిదానమే ప్రధానమనే సిద్ధాంతాన్ని అనుసరించే పవన్ కళ్యాణ్ పదవులు ఆశించకుండా..పార్టీని భూస్థాపితం చేయకుండా..ఏ పార్టీలోనూ విలీనం చేయకుండా..కేవలం తనని నమ్ముకున్న కార్యకర్తల కోసం పార్టీ సిద్ధాంతాలనే నమ్ముకుని నడిపించుకుంటూ వస్తున్నారు. పార్టీ స్థాపించినప్పుడు ఆర్థిక సమస్యలు. అందుకోసమే సినిమాలలో నటించి దాని ద్వారా వచ్చే ఆదాయంతో పార్టీని నడిపించుకుంటూ మధ్యమధ్య ఉచితంగా సామాజిక సేవలు, తన సొంత డబ్బుతో విద్యార్థులకు ఫీజులు, పేదలకు వైద్య సేవలు లాంటి గుప్త సాయాలు చేస్తూ వచ్చారు. మొన్నటి ఎన్నికలలో అనూహ్యంగా బీజేపీని టీడీపీని తన జనసేనతో కలిపి ఓ కూటమిని ఏర్పాటు చేశారు. జగన్ పై జన గర్జన చేశారు. పదేళ్ల తపస్సు ఫలించింది.ప్రజలలో అనూహ్యంగా నమ్మకం పెరిగిపోయింది. ఇప్పుడు ఓటమి నుంచి కూటమి దాకా చేరుకున్నారు. ఇప్పుడు కూటమిలో ఉన్న మూడు పార్టీలలో జనసేనకు అనూహ్యంగా వలసలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వైసీపీ నుంచి జనసేనకు క్యూ కడుతున్నారువైసీపీ కూడా వచ్చే అసెంబ్లీ నాటికి పుంజుకోవడం కష్టమే. అలాంటప్పుడు జనం కొత్త నేతను కోరుకోవడం సహజమే. జగన్ కూడా ఒక్క ఛాన్స్ అంటూ వచ్చారు. అయితే ఆ ఛాన్స్ దుర్వినియోగం కావడంతో అది కాస్తా మొన్నటి ఎన్నికలలో మిస్ ఫైర్ అయింది. మళ్లీ జగన్ కు అధికారం రావాలంటే విశ్వప్రయత్నమే చేయాలి. ఈలోగా జనసేన మరింత బలంగా తయారవుతోంది. బీజేపీ సపోర్టు తో వచ్చే ఎన్నికలలో క్రియాశీలక శక్తిగా మారనుంది.ఇన్నాళ్లు పవన్ స్థాపించిన జనసేన నుంచి కార్యకర్తలు కూడా పార్టీని ,తమ నేతను జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నారు. వారికి కావలసిందల్లా తమ నాయకుడిని సీఎం సీటులో చూడాలని. ఇంతకాలం కళ్లలో ఒత్తులు వేసుకుని ఈ అవకాశం కోసమే ఎదురుచూశారు. అయితే పవన్ ను అనూహ్యంగా డిప్యూటీ సీఎం పదవి వరించింది. రాష్ట్రంలో సెకండ్ ప్లేస్ దక్కించుకున్నారు. ఇటు చంద్రబాబు, అటు మోదీ కూడా పవన్ కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే మొదటి నుంచీ పదవీ వ్యామోహం లేనట్లుగా ఉండే పవన్ కళ్యాణ్ కు ఇది తేలికైన విషయమే. కాగా కార్యకర్తలు మాత్రం జీర్ణించుకోలేకపోవున్నారుఇక ఎప్పటినుంచో కాపు వర్గం నేతలు కూడా తమ సత్తా నిరూపించుకునే సమయం వచ్చిందని ఆనందపడుతున్నారు. చిరంజీవి సైతం కాపు వర్గం మద్దతు దక్కించుకోలేకపోయారు. కనీసం పదేళ్లకయినా పవన్ కు ఆ అవకాశం లభించింది. ఈ పరిస్థితిలో తమ వర్గానికి అండగా ఉంటాడు పవన్ అని భావిస్తున్న తరుణంలో పవన్ పేల్చిన బాంబు కాపు వర్గాలు సైతం జీర్ణించుకోలేకపోతున్నాయి.పవన్ చెప్పినదాన్ని బట్టి మరో పదేళ్లు అంటే ఇప్పటి ఐదేళ్లతో కలుపుకుంటే మరో పదేళ్లు కలిపి 15 సంవత్సరాలన్నమాట. 15 ఏళ్లు ఎదురుచూడటమంటే మాటలు కాదు. పవన్ మాత్రం గోల్డెన్ ఛాన్స్ వదులుకుంటున్నారని కార్యకర్తలు, కాపు వర్గం భావిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలపరిచే సమయం వచ్చింది. వైకాపా కూడా రేసులో వెనకబడింది. ఇదే సమయంలో జనం కూడా పవన్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో పవన్ డైలాగ్ అందరినీ డైలమాలో పడేసింది

# డిజిటల్ మీడియా పేరుతో దోచేశారు

**కడప, నవంబర్ 22, పెన్ పవర్:** రుకు ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులు..చేసేదంతా పార్టీ ప్రచారం. ప్రచారమంటే అది మామూలు ప్రచారం కాదు. విషం చిమ్మడే పని అంటున్నారు. సోషల్ మీడియాలో నీచమైన పోస్టులు, వికృత వీడియోలు, అడ్డగోలు కామెంట్స్ పెట్టడమే వాళ్ల డ్యూటీ అంట. ఆఫీస్‌కు పోవాల్సిన పనిలేదు. ప్రభుత్వం చేస్తున్న మంచిని చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదు. ఎక్కడ ఉన్నా ప్రాపగండ చేస్తే చాలంటూ వాళ్లకు బాధ్యత అప్పగించారట. కట్ చేస్తే లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ రెచ్చిపోయినోళ్ల తిక్క కథలు అంతా ఇప్పుడు బయటికి వస్తోంది. ఇలా కూడా చేయొచ్చా అన్నట్లుగా..ఓ మూడు కార్పోరేషన్ల నుంచి..ప్రభుత్వ డబ్బును ప్రసాదంలా పంచేశారట. సర్కార్ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాల్సిన కార్పొరేషన్ నుంచి నెలనెలా ప్రజాధనాన్ని జీతం ఇస్తూ..కూటమి నేతలు, వారి కుటుంబసభ్యుల మీద నీచమైన పోస్టులు పెట్టించారట. ఇదంతా వైసీపీ పెద్ద లీడర్ల డైరెక్షన్‌లో జరిగిందని..అప్పటి విషనాగుల వివరాలన్నీ ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని చెప్తున్నారు కూటమి నేతలు.చంద్రబాబు, పవన్ కల్యాణ్ కుటంబసభ్యులే కాదు..వైఎస్ షర్మిల, సునీతా మీద అడ్డగోలుగా, అసభ్యంగా పోస్టులు పెట్టిన పలువురిని..కొద్ది రోజులుగా అరెస్ట్ చేస్తూ వస్తున్నారు పోలీసులు. అందులో కొందరిని విచారించగా అసలు విషయం బయటికి వచ్చిందట. కూటమి పార్టీల నేతలు, వారి కుటుంబసభ్యుల మీద పోస్టులు పెట్టే వ్యవహారం ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా నడిచిందని గుర్తించారట. పక్కా ప్లాన్‌తో వైసీపీ పెద్దల డైరెక్షన్‌లో రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు అందరికీ పోస్టర్లు డిజైన్ చేసి పంపిస్తారని..వాటిని వాళ్లు సోషల్ మీడియాలో పెడతారని పోలీస్ విచారణలో తేలిందట. అలా పోస్టులు పెట్టినందుకు కొందరికి అయితే లక్షలకు లక్షలు జీతాలు ఇచ్చారట. ఈ విషయాన్ని అరెస్ట్ అయిన వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లే పోలీసులకు చెప్పడంతో..ఈ మ్యాటర్ తెలిసి కూటమి నేతలు షాక్ అయినట్లు తెలుస్తోంది.కడప ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరుడు వర్రా రవీంద్రా రెడ్డి కేసులో పోలీసులు తీగ లాగితే సోషల్ మీడియా పోస్టుల బాగోతం కథ మొత్తం బయటపడినట్లు చెబుతున్నారు. మొత్తం 46 మందిని నిందితులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. వీరంతా నెలనెలా ప్రభుత్వ నుంచి జీతాలు తీసుకుంటూ..అప్పటి ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబ సభ్యులైన మహిళల మార్ఫింగ్ ఫోటోలతో అసభ్యకర, నీచమైన కామెంట్స్‌తో ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నట్లు దర్యాప్తులో తేలిందంటున్నారు. ఈ 46 మందిలో 30 మంది ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ద్వారా జీతాలు తీసుకున్నట్లు విచారణలో గుర్తించారట.మిగిలిన వారికి ఏపీ ఈ ప్రగతి ఏపీ ఫైబర్ నెట్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ నుంచి శ్యాలరీస్ ఇచ్చారని అంటున్నారు. నిందితుల్లో 30 వేల రూపాయల నుంచి 3 లక్షల రూపాయల వరకు జీతాలు తీసుకున్నారని..అందులో ముగ్గురికి రెండు లక్షల 80 వేల జీతం 50 వేల రూపాయలు ఇతర అలవెన్స్ కూడా ఇచ్చినట్లు టాక్. ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 130 మంది ఉద్యోగులతో డిజిటల్ మీడియా కార్పొరేషన్‌ను రన్ చేసిన వైసీపీ..వాళ్లందరినీ పార్టీ ప్రచారం కోసం, ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేసేందుకు వాడుకుందంటున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా తాడేపల్లిలోని ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఆఫీస్‌లో తనిఖీలు చేసిన కడప పోలీసులు కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది.వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి డైరెక్షన్‌లో..పక్కా ప్లాన్ ప్రకారం ఇదంతా జరిగిందనేది కూటమి నేతల ఆరోపణ. ఆయనకు సన్నిహితులుగా ఉన్నవారు, వైసీపీ మద్దతుదారులకు నెలనెలా జీతాలు ఇచ్చి..అడ్డగోలుగా పోస్టులు పెట్టించేవారని పోలీసుల దర్యాప్తులో తేలిందంటున్నారు. వైసీపీ సోషల్ మీడియా కేంద్రంగా తయారయ్యే పోస్టులను..పోస్ట్ చేయడమే వీళ్ల పని అంటున్నారు. నిందితుల్లో ఎక్కువ మంది ఒకే సామాజికవర్గం వారు ఉన్నారంటున్నారు కూటమి నేతలు. వాళ్లందరికీ బంధుత్వం కూడా ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ఇలా కడప పోలీసుల దర్యాప్తులో బయటికి వచ్చిన బాగోతం ఇప్పుడు కొత్త టర్న్ తీసుకుంటోంది.ఇప్పటికే అసభ్యకర పోస్టులు, మహిళలను కించపరిచారంటూ కేసులు నమోదు అవుతుంటే..ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం మీద ఉన్నతస్థాయి విచారణ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ సెగ ఏకంగా వైసీపీ పెద్ద నేతల దాకా వెళ్లే అవకాశం కూడా ఉందంటున్నారు. కార్పొరేషన్ల ఏర్పాటు చేసింది ఎందుకోసం? వాళ్లందరినీ ఉద్యోగులుగా ఎలా నియమించారు.? పార్టీ కోసం వాడుకుని ప్రభుత్వం నుంచి జీతాలు ఎందుకు ఇచ్చినట్లు.? ఈ ఓవరాల్ ఎపిసోడ్ వెనక మాస్టర్ మైండ్ ఎవరు..వాళ్లకు వంత పాడిందెవరనే దానిపై కూటమి సర్కార్ కూపీ లాగుతోందట. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అరెస్టులే కాదు..కార్పొరేషన్ల ద్వారా పార్టీ సానుభూతిపరులకు ఇచ్చినట్లు చెప్తున్న జీతాల రికవరీ కూడా చేస్తామంటున్నారు కూటమి నేతలు.

# సీఎం కప్ లో యోగాసనకు చోటు...

**కృతజ్ఞతలు తెలిపిన టివైఎస్ఎ రాష్ట్ర నేతలు**

**.హైదరాబాద్,పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడోత్సవాలలో యోగాకు చోటు కల్పించడం పట్ల తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌హర్షం ప్రకటించింది. శుక్రవారం హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిని కలిసిన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, అసోసియేషన్ ప్రతినిధులు యోగ రామ్ రెడ్డి , తోట సతీష్,రవీందర్ చైర్మన్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో నిర్వహించే సీఎం కప్ లో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు యోగాసనా పోటీలు ఉండబోతున్నాయనితెలిపారు. సీఎం కప్ లో యోగాను చేర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. యోగ అంతర్జాతీయ స్థాయిలో విశేష ఆదరణ పొందుతుంది. ఖేలో ఇండియా, ఖేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ గేమ్స్, యూత్ గేమ్స్ ఏషియన్ పోటీలలో కూడా యోగా పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనివల్ల క్రీడాకారులు ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు, విద్య,ఉద్యోగ రంగాలలో అవకాశాలు పొందడానికి అవకాశాలు ఏర్పడ్డాయని అసోసియేషన్ కార్యదర్శి నందనం కృపాకర్ చెప్పారు.

# తొలి రోజు ఆటలో భారత్ దే పైచేయి... ఆసీస్ 67-7

**బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ**

**టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా**

**తొలి ఇన్నింగ్స్ లో 150 పరుగులకు ఆలౌట్**

**ఆట చివరికి 7 వికెట్లకు 67 పరుగులు చేసి కష్టాల్లో పడిన ఆసీస్**

ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 150 పరుగులకు ఆలౌట్ కాగా... అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఆట చివరకు 7 వికెట్లకు 67 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్ల విజృంభణతో ఆసీస్ విలవిల్లాడింది. ఏ దశలోనూ ఆసీస్ బ్యాటింగ్ కుదురుగా సాగలేదు. ముఖ్యంగా, టీమిండియా తాత్కాలిక కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ దాడులకు నాయకత్వం వహించి, కంగారూ టాపార్డర్ ను కకావికలం చేశాడు. బుమ్రా 4 వికెట్లతో ఆతిథ్య జట్టు వెన్నువిరిచాడు. బుమ్రా విసిరిన బుల్లెట్ బంతులకు ఆస్ట్రేలియన్ల వద్ద సమాధానం లేకపోయింది. మరో ఎండ్ లో మహ్మద్ సిరాజ్ కూడా 2 వికెట్లు పడగొట్టి ఆసీస్ ను దెబ్బతీశాడు. కొత్త కుర్రాడు హర్షిత్ రాణాకు 1 వికెట్ దక్కింది.

టీమిండియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఆస్ట్రేలియా ఇంకా 83 పరుగులు వెనుకబడి ఉంది. ఆసీస్ ఇన్నింగ్స్ లో వికెట్ కీపర్ అలెక్స్ కేరీ చేసిన 19 (బ్యాటింగ్) పరుగులే అత్యధికం. కేరీ ఇంకా క్రీజులో ఉన్నాడు. అతడికి జోడీగా మిచెల్ స్టార్క్ 6 పరుగులతో ఆడుతున్నాడు.



## సిరాజ్‌ను రెచ్చగొట్టిన ఆసీస్ బ్యాటర్.. వికెట్‌తోనే సమాధానమిచ్చాడుగా



భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మాటల యుద్ధం చోటు చేసుకుంది. టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్, ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగింది. ఇన్నింగ్స్ 13 ఓవర్లో సిరాజ్ షార్ట్ ఆఫ్ లెంగ్త్ డెలివరీని వేశాడు. అయితే బంతి లబుషేన్ తొడకు తగిలి అక్కడే పడింది. అదే సమయంలో సిరాజ్ బంతిని తీసుకొని త్రో కొడదామని భావించాడు. ఇది గ్రహించిన మార్నస్.. బ్యాట్ తో బంతిని పక్కకు నెట్టాడు. సిరాజ్ ను చూసి కావాలనే లబుషేన్ బంతిని పక్కకు నెట్టాడని స్పష్టంగా అర్థమవుతుంది. దీంతో సిరాజ్ కు కోపం రావడంతో ఆసీస్ బ్యాటర్ తో కాసేపు ఘర్షణ జరిగింది. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్ లో తన కోపానికి కారణమైన లబుషేన్ వికెట్ తీసుకొని సిరాజ్ అతనికి కౌంటర్ ఎటాక్ ఇచ్చాడు. 52 బంతుల్లో రెండు పరుగులు మాత్రమే చేసిన లబుషేన్ సిరాజ్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే బుమ్రా నిప్పులు చేరగడంతో పాటు సిరాజ్,హర్షిత్ రానా రాణించడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 83 పరుగులు వెనకబడి ఉంది. క్రీజ్ లో క్యారీ (19), స్టార్క్ (6) ఉన్నారు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్ లో తీవ్రంగా నిరాశపరిచింది. ఆస్ట్రేలియా పేస్ బౌలింగ్ ధాటికి తలవంచుతూ కేవలం 150 పరుగులకే ఆలౌటయ్యారు.

# ఆసీస్ ఆటగాళ్లు అద్భుతం.. చేజారిన క్యాచ్‌ను పట్టేశారు




పెర్త్ టెస్టులో అద్భుతమైన క్యాచ్ ఒకటి నమోదయింది. దాదాపు చేజారిందనుకున్న క్యాచ్ ను ఆసీస్ ఆటగాళ్లు ఒడిసి పట్టారు. ఇన్నింగ్స్ 47 ఓవర్ నాలుగో బంతిని ఆస్ట్రేలియా పేసర్ హేజిల్‌వుడ్ లెంగ్త్ బాల్ వేశాడు. ఈ బంతిని హర్షిత్ రానా కట్ చేయగా. అది స్లిప్ లో క్యాచ్ గా వెళ్ళింది. ఈ బంతిని మెక్స్వీనీ ఒక చేత్తో డైవ్ చేసి పట్టే ప్రయత్నం చేశాడు. అయితే ఈ క్రమంలో బంతి చేతిలో పడినట్టే పడి జారింది. అక్కడే స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్న మార్నస్ లబు షేన్ డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు. దీంతో హర్షిత్ 7 పరుగులకే ఔటయ్యాడు. రెప్పపాటులో జరిగిన ఈ సంఘటన ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రస్తుతం ఈ సూపర్ క్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే నువ్వా నేనా అన్నట్టు సాగుతుంది. తొలి ఇన్నింగ్స్ లో బౌలింగ్ లో విజృంభించి భారత్ ను ఆస్ట్రేలియా కేవలం 150 పరుగులకే ఆలౌట్ చేసింది. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్ ప్రస్తుతం 15 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది. భారత బౌలర్లలో బుమ్రాకు 3 వికెట్లు తీసుకున్నాడు. హర్షిత్ రానాకు ఒక వికెట్ దక్కింది.

**ఇషా అద్భుతమైన రెడ్**



# చీరలో సన్నజాజి గుబులు రేపే అందం

మోడ్రన్ డే లుక్ లేదా చీరకట్టులో సన్నజాజి సోయగం వాణీ కపూర్ గుబులు రేపే అందాలతో విరుచుకుపడుతుంది. యష్ రాజ్ బ్యానర్ నిర్మించిన వార్ చిత్రంలో హృతిక్ సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసింది. కొన్ని విదేశీ కంపెనీలు, పలు కార్పొరెట్ బ్రాండ్లతో కోట్లాది రూపాయల విలువ చేసే బిగ్ డీల్స్ ని కుదుర్చుకుంది. దాదాపు పదేళ్ల కెరీర్ రన్ సాగించిన తర్వాత వాణీకి ఈ స్థాయి దక్కింది. %ూశ్రీంశీ =ఘుం% - వేణు మాధవ్ వారసులు ఇండస్ట్రీకి వస్తారా? ఇటీవల వాణీ వరుస చిత్రాల్లో నటిస్తూ ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తోంది. మరోవైపు తనదైన ఫ్యాషన్ సెన్స్ తోను యువతరంలో హాట్ టాపిక్ గా మారుతోంది. ముఖ్యంగా వాణీ ట్రెండీ శారీ లుక్ ఒకటి అంతర్జాలంలో జోరుగా వైరల్ అవుతోంది. జెరీ అంచు ఎల్లో శారీలో వాణి ఎంతో సొగసుగా కనిపించింది. సుమారు ఐదున్నర అడుగుల ఎత్తు ఉండే వాణీ చీరలో ఎంతో అందంగా కనిపిస్తోంది. బెబో కరీనా కంటే రీసెంట్ టైమ్స్ లో బెస్ట్ జీరో సైజ్ బ్యూటీగా వెలిగిపోతోంది. వాణీ అలా కొంగును సరి చేసుకుంటూ అందమైన స్టైలిస్తూ కనిపించింది.

ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ప్రస్తుతం మార్వల్ సినిమాటిక్స్ యూనివర్స్ లో నటించిన ఫవాద్ ఖాన్ తో కలిసి ఓ చిత్రంలో నటించేందుకు వాణీ సిద్ధంగా ఉందని కథనాలొచ్చాయి. అలాగే పాపులర్ పిజ్జా బ్రాండ్ ని ప్రమోట్ చేస్తూ అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తోంది.



**నలుపు రంగులో అనన్య కొత్త లుక్**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com